


తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
జిల్లాల అనుబంధం




•సంపుటి : 4 •సంచిక : 205 హైదరాబాద్ సంపాదకులు బి.అనిల్ కుమార్ గురువారం 22 ఆగస్టు 2024 •పేజీలు : 11 •వెల : 6/-

# నాకు ఫాంహౌజ్ లేదు...

కేటీఆర్ గట్టి ఆరోపణ

# పొంగులేటి ఫాంహౌజ్ అక్రమం



**అక్షరవిజేత హైదరాబాద్ :** తెలంగాణలో ఇప్పుడు చర్చనీయాంశం హైడ్రా.. ముఖ్యంగా హైదరాబాద్ లో హైడ్రా హడలెత్తిస్తోంది.. చెరువులను ఆక్రమించి నిర్మించిన కట్టడాలను కూల్చివేస్తోంది. దీంతో ప్రముఖుల భవనాలు నేలమట్టం అవుతున్నాయి. ఇటీవల ఆదివారం చేపట్టిన కూల్చివేతల్లో కేంద్ర మాజీ మంత్రికి చెందిన ఫాం హౌజ్ కూడా ఉండడం గమనార్హం. అయితే, హైడ్రా తదుపరి లక్ష్యం.. జొన్వాడలో ఉన్న ఫాంహౌజ్ అని ప్రచారం జరుగుతోంది. ఇది మాజీ మంత్రి, బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ కు చెందినది అని ఆరోపిస్తుంటారు.

## అప్పట్లో డ్రోన్ ఎగురేసిన రేవంత్

మూడేళ్ల కిందట పీసీసీ అధ్యక్షుడిగా ఉన్న సమయంలో రేవంత్ రెడ్డి ఈ ఫాంహౌస్ వద్దకు వెళ్లి డ్రోన్ ఎగురవేశారు. దీనిపై అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డిని అరెస్టు చేసి జైల్లో పెట్టింది. ఇంతకూ జొన్వాడ ఫాంహౌస్ జీవో 111 పరిధిలో ఉందని.. జంట జలాశయాలైన గండిపేట, హిమాయత్ సాగర్ పరిరక్షణకు ఉద్దేశించినదే ఈ జీవో. దీని ప్రకారం జంట జలాశయాల ఫుల్ ట్యాంక్ లెవల్ పరిధిలో ఎలాంటి నిర్మాణాలు చేపట్టరాదు. ఇలా చేపట్టిన వాటినే ఇప్పుడు హైడ్రా కూల్చివేస్తోంది. ఆ జాబితాలో జొన్వాడ ఫాంహౌస్ కూడా ఉందని చెబుతున్నారు. ఇది కేటీఆర్ దేనని కూడా అంటున్నారు. ఈ నేపథ్యంలో కేటీఆర్ స్పందించారు.

## నాకేం ఇబ్బంది లేదు..

అక్రమ నిర్మాణాలపై రాష్ట్ర ప్రభుత్వం చర్యలకు దిగితే తనకేమీ ఇబ్బంది లేదని కేటీఆర్ పేర్కొన్నారు. తనకసలు ఫాంహౌజ్ లేదని స్పష్టం చేశారు. తప్పు ఎవరు చేసినా అది కాంగ్రెస్ వారయినా, బీఆర్ఎస్ వారయినా చర్యలు తీసుకోవాల్సిందేనని అన్నారు. అయితే, జొన్వాడ ఫాం హౌస్ గురించి మాటాడుతూ.. అది తన ఫ్రెండ్ దని, తాను లీజుకు తీసుకున్నాని చెప్పారు. అందులో తప్పు ఉండి కూల్చివేస్తే అభ్యంతరం లేదని చెప్పారు ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ లో ఉంటే తానే కూల్చివేయిస్తానని కూడా వ్యాఖ్యానించారు. మంచి జరుగుతుంటే ఆహ్వానించాలని సూచించారు.

## మరి మంత్రి పొంగులేటి మాటేమిటి..

తనకు ఎలాంటి ఫాంహౌజ్ లేదన్న కేటీఆర్.. పలువురు కాంగ్రెస్ మంత్రులు, కాంగ్రెస్ నాయలకు ఫాంహౌజ్ ల ప్రస్తావన తెచ్చారు. వాటిని చూపిస్తానని కూల్చివేస్తారా? అని ప్రశ్నించారు. మంత్రి పొంగులేటి, కాంగ్రెస్ నేతలు కేవీపీ రామచందర్ రావు, పట్నం మహేందర్ రెడ్డి, శాసన మండలి చైర్మన్ సుఖేందర్ రెడ్డికి ఎఫ్‌టీఎల్ పరిధిలో ఫాంహౌస్ లు ఉన్నాయని తెలిపారు. పొంగులేటి ఫాంహౌజ్ జీవో111 పరిధిలో ఉందని ఆరోపించారు. దానితోనే కూల్చివేతలు మొదలుపెట్టండి అని డిమాండ్ చేశారు.

# సీఎం రేవంత్ పాపం ప్రజలకు శాపం కాకూడదు..

### రేపు యాదాద్రికి వెళ్లి ప్రార్థిస్తామన్న హరీశ్‌రావు



**అక్షరవిజేత హైదరాబాద్ :** సీఎం రేవంత్ రెడ్డి చేసిన పాపం ప్రజలకు శాపం కాకుండా చూసి రక్షించాలని యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామిని ప్రార్థిస్తామని మాజీ మంత్రి హరీశ్‌రావు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి పాప పరిహారం కోసం, తెలంగాణ ప్రజల శ్రేయస్సు కోసం రేపు యాదాద్రి దేవాలయం దర్శించుకొని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర నాయకులతో కలిసి పూజలు చేయబోతున్నామని ఆయన చెప్పారు. ఈ పాపాత్ముడైన ముఖ్యమంత్రిని క్షమించు, తెలంగాణ ప్రజలపై దయ ఉంచు అని యాదగిరి నరసింహస్వామిని వేడుకుంటామమని హరీశ్‌రావు పేర్కొన్నారు.

ఆగస్టు15 లోగా రైతులందరికి రుణమాఫీ చేస్తానని సీఎం రేవంత్ రెడ్డి యాదాద్రి లక్ష్మీ నర్సింహస్వామి మీద ఒట్టు పెట్టి మాట తప్పారు. రూ. 49 వేల కోట్ల వ్యవసాయ రుణాలు ఉన్నాయని డిసెంబర్ నెలలో చెప్పారు. కడుపు కట్టుకుంటే చాలు ఒక్క ఏడాదిలో రూ. 40 వేల కోట్ల రుణమాఫీ చేస్తానని జనవరిలో అన్నారు. కేబినెట్‌లో నిర్ణయించిన రూ. 31 వేల కోట్లు రుణమాఫీ చేస్తామని దేవుళ్ల మీద ఒట్లు పెట్టారు. మొన్నటి బడ్జెట్ కేటాయింపుల్లో రూ. 26 వేల కోట్లకు కుదించారు అని హరీశ్‌రావు గుర్తు చేశారు.

ఆగస్టు15 నాడు రుణమాఫీ పూర్తయిందని చెప్పి రూ. 17 వేల కోట్లన్నారు. రుణమాఫీ చేశామని ముఖ్యమంత్రి చెబుతుంటే మరోవైపు మంత్రులు కాలేదు అంటున్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రుణమాఫీ పూర్తిగా జరగలేదని, మిగిలిన రూ. 12 వేల కోట్లు కూడా విడుదల చేస్తామని ప్రకటించారు. మరో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి 17 లక్షల మందికి ఇంకా రుణమాఫీ కాలేదని అంటున్నారు. ఇందులో ఎవరి మాట నిజమో తెలియక, రుణమాఫీ కాక రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. వ్యవసాయ కార్యాలయాలు, బ్యాంకులు, కలెక్టరేట్ల చుట్టూ చెప్పులరిగేలా తిరుగుతున్నారు. కోతల ప్రభుత్వాన్ని ప్రశ్నించేందుకు, దేవుళ్ల మీద ఒట్లు వేసి మాట తప్పిన సీఎం రేవంత్ రెడ్డిని నిలదీసేందుకు రేపు ఆలేరులో నిర్వహించే ధర్నాలో పాల్గొంటాను. రైతలందరి తరుపునా ఈ ప్రభుత్వాన్ని నిగ్గదీసి అడుగుతామని హరీశ్‌రావు తేల్చిచెప్పారు.కేసీఆర్ ఇమేజ్ ను మొత్తంగా దెబ్బ తీసిన హైడ్రా

# ప్రాణాలను పణంగా పెట్టి విధులకు హాజరైన ఉపాధ్యాయులు



**అక్షరవిజేత ఉండవెల్లి :** జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గంలో గత రెండు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో బుధవారం తెల్లవారుజామున నుంచి ఉండవెల్లి మండలంలోని మెన్నిపాడు వాగుకు వరద భారీగా రావడంతో రాకపోకలు నిలిచిపోయాయి.

ఉదయం విధులకు హాజరయ్యేందుకు వచ్చిన మెన్నిపాడు ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం రాధ, ఉపాధ్యాయుడు ప్రభాకర్ వాగు ఉధృతిని చూసి అక్కడే ఆగిపోయారు. గ్రామస్తులు, విద్యార్థుల సహకారంతో ఉపాధ్యాయులు తమ ప్రాణాలను పణంగా పెట్టి వాగును దాటారు. అనంతరం స్కూల్‌కు చేరుకొని విద్యార్థులకు పాఠాలు బోధించారు. విధులపై అంకితభావం ఉన్న ఉపాధ్యాయులను గ్రామస్తులు కృతజ్ఞతలతో ముంచెత్తారు. ఇప్పటికైనా అధికారులు, పాలకులు స్పందించి వాగుపై హైలెవల్ బ్రిడ్జిని నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు.

# శ్రీశైలంలో భారీ వర్షాలు.. భక్తులకు ఇబ్బందుల్లేకుండా చర్యలు తీసుకోవాలి : ఈవో



**అక్షరవిజేత శ్రీశైలం :** శ్రీశైలంలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ నేపథ్యంలో భక్తులకు, స్థానికులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని ఆలయ ఈవో డి పెద్దిరాజు అన్ని విభాగాలను ఆదేశించారు. పరిపాలనా కార్యాలయంలోని సమావేశంలో మందిరంలో బుధవారం సాయంత్రం జరిగిన ఈ సమావేశానికి డిప్యూటీ కార్యనిర్వహణ అధికారిణి, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు, అన్ని శాఖల అధిపతులు, ఇతర ఇంజినీరింగ్ సిబ్బంది హాజరయ్యారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ.. వర్షాల వల్ల పారిశుద్ధ్య సమస్యలు ఏర్పడే అవకాశం ఉందన్నారు. కాబట్టి ఎప్పటికప్పుడు చెత్తాచెదారాలు తొలగించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వర్షపు నీరు తాగే నీటిలో కలవకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని సూచించారు. భారీ వర్షాల కారణంగా రోడ్లపై వర్షపు నీరు నిలిచే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో భక్తులకు ఇబ్బంది కలగకుండా మ్యాన్‌హోల్స్‌పై బారికేడ్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ స్తంభాల వద్ద ప్రమాదాలు జరగకుండా అవసరమైన ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా యాత్రికులకు దేవస్థానం డార్మిటరీలందు ఉచిత వసతి కల్పించాలని సూచించారు. ఈ ఉచిత వసతి కల్పన గురించి యాత్రికులకు తెలిసే విధంగా దేవస్థానం ప్రసార వ్యవస్థ ద్వారా నిరంతరం తగు సూచనలు చేయాలన్నారు. అధికారులందరూ పరస్పర సమన్వయంతో విధులు నిర్వహించాలని ఈవో ఆదేశించారు.

# ఎస్సీ వర్గీకరణ వద్దు కలిసివుండడమే ముద్దు

**-కులగణన తర్వాతే ఎస్సీ వర్గీకరణ చేయాలి**

**-ఎస్సీ వర్గీకరణను సుప్రీంకోర్టు పున : పరిశీలించాలి**

**-మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు బి గాలయ్య,రాష్ట్ర మాల జేఏసీ ఉపాధ్యక్షుడు బి శివరాజ్**



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి** ఎస్సీ వర్గీకరణ వద్దు కలిసి ఉండటమే ముద్దు అని మాల మహానాడు వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు బేగరి గాలయ్య,రాష్ట్ర మాల జేఏసీ ఉపాధ్యక్షుడు బి శివరాజ్ అన్నారు. బుధవారం మాల జేఏసీ నాయకులు వికారాబాద్ ఆర్టీసీ డిపో ముందు ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేశారు..ఎస్సీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు రాజ్యాంగబద్ధంగా, న్యాయబద్ధంగా లేదని అన్నారు. ఈ వి చెన్నయ్య కేసులో సుప్రీంకోర్టు 5 మంది జడ్జీల ధర్మాసనం ఇచ్చిన తీర్పును పూర్తిగా పరిగణనలోకి తీసుకోకుండా 6గురు జడ్జీల రాజ్యాంగ స్ఫూర్తిని పరిగణలోకి తీసుకొని తీర్పును ఇచ్చారని అన్నారు. రాజ్యాంగ నిర్మాణ సభలో చైర్మన్ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ స్పష్టంగా షెడ్యూల్ కులాల జాబితా పై సభ సంపూర్ణంగా ఆమోదం తెలుపుతూ ఏదైనా ఈ ప్రభుత్వాలకు అధికరణ 341 నీ, 342 లో ఏవైనా మార్పులు చేయుటకు రాష్ట్రాలకు అనుమతి ఇవ్వలేదని అన్నారు. ఈ విషయంలో పార్లమెంట్ నిర్ణయం తీసుకొని రాష్ట్రపతి ఆమోదం పొందిన తర్వాత మాత్రమే అమల్లోకి వస్తాయని అన్నారు. ఎస్సీ ఎస్టీలకు సంబంధించి ఏవైనా రాజ్యాంగ మార్పులు నిర్ణయాలు తీసుకోవాలి అని అనుకుంటే రాష్ట్రపతి ఆమోదం తప్పనిసరనీ,ఈ వి చెన్నయ్య కేసులో సుప్రీంకోర్టు 5 మంది జడ్జిల ధర్మాసనం స్పష్టంగా ఎస్సీ, ఎస్టీల అభివృద్ధికి విద్యారంగంలో, ఆర్థిక రంగంలో, ఉద్యోగాల కోసం ఆదేశ సూత్రాలను అమలు చేసుకోవాల్సిందిగా 2004వ సంవత్సరంలో సుప్రీంకోర్టు ధర్మాసనం తీర్పునిచ్చారని అన్నారు. ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగబద్ధంగా లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు పరిగి నియోజకవర్గం అధ్యక్షుడు వెంకటయ్య కార్యదర్శి రాములు పి వెంకటేష్, భీమ్ ఆర్మీ జిల్లా అధ్యక్షుడు కృష్ణ న్యాయవాది ఆనంద్ గోపాల్ శంకరయ్య గణపురం పద్మారావు ఆర్ శంకరయ్య ప్రవీణ్ కంబాల పూడూర్ శ్రీకాంత్ జానప్ప తదితరులు పాల్గొన్నారు.

## రుణమాఫీ కానీ రైతులకు

# వెంటనే రుణమాఫీ చేయాలి

**అక్షర విజేత జుక్కల్ నియోజకవర్గ ప్రతినిధి** రుణమాఫీ కానీ రైతులకు వెంటనే రుణమాఫీ చేయాలని భారతీయ జనతా పార్టీ నాయకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా బిచ్కుంద మండల కేంద్రంలోని భాజపా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో యువమోర్చా కామారెడ్డి జిల్లా సెక్రెటరీ శెట్టిపల్లి విష్ణు మాట్లాడుతూ మార్పు వస్తుందని నమ్మి ఓటు వేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను నిండా ముంచింది రైతు భరోసా,రుణమాఫీ లాంటి హామీలు తుంగలో తొక్కి అన్నదాతలకు ఆగం చేసిందన్నారు.తెలంగాణ రైతులకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నిస్తూ వారికి న్యాయం చేయడం కోసం భాజపా రైతుల వెంట ఉంటదని పిలుపునిచ్చారు. కావున సకాలంలో రైతులకు రెండు లక్షల రుణమాఫీని వెంటనే ప్రకటించాలని లేని యెడల భారతీయ జనతా పార్టీ తరుపున రాష్ట్ర శాఖ పిలుపుమేరకు కచ్చితంగా రైతులను వెంటేసుకొని కలెక్టరేట్ ముట్టడి చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాజాపా బిచ్కుంద మండల ప్రధాన కార్యదర్శి జాదవ్ పండరీ, బీజేవైఎం బిచ్కుంద మండల



అధ్యక్షులు బుడాల గంగరాజు, బీజేవైఎం బిచ్కుంద మండల సెక్రెటరీ బాలు కల్లాలి,భాజపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కాలే శ్రీకాంత్ జన్మదిన వేడుకలు

**-అనాధాశ్రమంలో జన్మదిన వేడుకలను జరుపుకున్న కాలే శ్రీకాంత్**

**-శ్రీకాంత్ పుట్టినరోజు సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించిన స్నేహితుడు నరసింహులు**



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి** వికారాబాద్ జిల్లా కేంద్రానికి అతి సమీపంలో ఉన్న మహిమ మినిస్ట్రీస్ అనాధాశ్రమంలో కాలే శ్రీకాంత్ జన్మదిన వేడుకలు తన మిత్రుడు నరసింహులు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. బుధవారం మహిమా మినిస్ట్రీస్ వృద్ధ అనాద ఆశ్రమంలో చేవెళ్ళ ఎమ్మెల్యే కుమారుడు శ్రీకాంత్ జన్మదిన వేడుకలు ఆదర్శవంతంగా జరి గాయి .ఈ వేడుకలను శ్రీకాంత్ ప్రాణ స్నేహితుడు నర్సింహులు , సోదరుడు చంద్రకాంత్ ఆద్వర్యంలో ఘనంగా జరి గాయి.అనాద ఆశ్రమంలో ఉంటున్న అనాదలతో కలిసి శ్రీకాంత్ ప్రాణస్నేహితుడు నర్సింహులు, శ్రీకాంత్ సోదరుడు చెంద్రకాంత్ వారి మిత్రబృందం కేక్ కట్ చేసి శ్రీకాంత్ జన్మదినవేడుకలు జరుపుకున్నారు. జన్మదిన సందర్భంగా నరసింహులు మాట్లాడుతూ రాజకీయ జీవితంలో శ్రీకాంత్ ఎన్నో ఉన్నతమైన పదవులు అధిరోహించాలని ఆయన ఎక్కడ ఉన్న అభివృద్ధి పథంలో నడవాలని ఆయన ఇలాంటి జన్మదిన వేడుకలు భవిష్యత్తులో మరెన్నో జరుపుకోవాలని ఆ భగవంతుని ప్రార్థిస్తూ శ్రీకాంత్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మరిన్ని జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ప్రజలందరి ఆశీస్సులు వారికి ఎల్లప్పటికీ ఉండాలని కోరుతున్నామని తెలిపారు. అనంతరం అనాద ఆశ్రమంలో ఉంటున్న అనాథలకు , అనాద ఆశ్రమం నిర్వాహకులకు శాలువాలతో సన్మానించి , అందరికి అన్నదానం కార్యక్రమం చేశారు. శ్రీకాంత్ జన్మదిన వేడుకలను హంగులు , ఆర్బాటాలు లేకుండా అనాద ఆశ్రమంలో అనాదలతో కలిసి జరుపుకోవడం సంతోషంగా ఉందని శ్రీకాంత్ ప్రాణ స్నేహితుడు నర్సింహులు, శ్రీకాంత్ సోదరుడు చెంద్రకాంత్ అన్నారు.



## చిరంజీవి చరణ శ్రీ పుట్టినరోజు సందర్భంగా వృద్ధులకు మతిస్థిమితం లేని వారికి అన్నదానం





**అక్షర విజేత, మధిర** శ్రీ సాయి ఫ్లెక్స్ ప్రింటింగ్ అధినేత, అక్షర విజేత రిపోర్టర్ వంగూరి గోపి, అజిత ల ముద్దుల కుమార్తె చిరంజీవి చరణ శ్రీ పుట్టినరోజులి సందర్భంగా, మధిర పట్టణంలో, సుశీల డిగ్రీ కళాశాల, దగ్గర ఉన్న ఆదరణ సేవా ఫౌండేషన్ లో వృద్ధులకు, మతిస్థిమితం లేని వారికి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో ఆదరణ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు నిస్సి హరిని చిన్నారి చరణశ్రీ కి శుభాకాంక్షలు తెలియజేసి, అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసినందుకు ధన్యవాదాలు తెలియజేశారు

## ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించిన ఎంపీడీవో



**అక్షర విజేత జుక్కల్ నియోజకవర్గ ప్రతినిధి** కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండలం గోపన్ పల్లి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని మరియు ఏఎన్ఎం సెంటర్ ను ఎంపీడీవో గోపాలకృష్ణ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ప్రతిరోజు నాణ్యమైన భోజనాన్ని అందించాలని నిర్వాహకులకు ఆదేశించారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున పరిసరాలు పరిశుభ్రంగా ఉంచడంతోపాటు, నిత్యావసర సరుకులు తాజాగా ఉంచాలని ఆయన సూచించారు. అనంతరం శాంతాపూర్ గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి, ఉపాధ్యాయులు, ఏఎన్ఎం, పిహెచ్ సి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కాగజ్ నగర్ టౌన్ ఎస్సైగా బాధ్యతల స్వీకరణ కొండ రమేశ్

**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి**
కాగజ్ నగర్ పట్టణ ఎస్ఐగా దీకొండ రమేశ్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. సిర్పూర్ టౌన్ ఎస్ఐగా విధులు నిర్వహించిన రమేష్ బదిలీపై కాగజ్ నగర్ పట్టణ ఎస్ఐగా వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శాంతిభద్రతల పరిరక్షణకు విఘాతం కలగకుండా చూస్తామన్నారు. అంతేకాకుండా అసాంఘిక కార్యకలాపాలు చేసే వారిని ఉపేక్షించేది లేదని జూదం, మట్కా, బెట్టింగ్ లాంటి వాటిపై ప్రత్యేక దృష్టి పెడతామన్నారు.



## సున్నిపెంటలో దుర్గంధం వెదజల్లుతూ వాహనం సంచారం

**అక్షరవిజేత, శ్రీశైలం ప్రాజెక్టు :** శ్రీశైలం మండలం సున్నిపెంట గ్రామంలో చికెన్ వ్యర్థ పదార్థాలు తీసుకెళ్లే వాహనం దుర్గంధం వెదజల్లుతూ ప్రజలను తీవ్ర అనారోగ్యానికి గురిచేస్తుంది.బొలెరో వాహనంలో 12 డ్రమ్ములు ఏర్పాటు చేసుకొని ప్రతిరోజు ప్రభుత్వ హైస్కూల్ నందు ఉన్న చికెన్ షాపులు, పోస్ట్ ఆఫీస్, అంబేద్కర్ సెంటర్, సిలోమాన్ సెంటర్, ఇలా ప్రతి సెంటర్ నందు ఉన్న చికెన్ షాపులలో నిలువ ఉన్న వ్యర్థ పదార్థాలను సేకరిస్తున్నారు స్కూల్లో ముందు ప్రతి సెంటర్లలో వాహనం నిలపటంతో ఆ వాహనం నుంచి వచ్చే దుర్వాసన వలన విద్యార్థులు,ప్రజలు ముక్కు మూసుకొని పరుగులెడుతున్నారు మరికొందరైతే ఆవాసనకు తట్టుకోలేక కడుపులో వికారంతో వాంతులు చేసుకుంటున్నారు. వాహనం చుట్టూ ఈగలు దోమలు ముసిరి ఉండటంతో వాటి వలన ప్రజలకు అంటువ్యాధులు ప్రభలుతాయి వాహనం నుంచి వచ్చే దుర్వాసన వలన శ్వాసకోశ సంబంధిత వ్యాధులు తలెత్తుతాయని ప్రజలు వాపోతున్నారు.ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడుతున్న వాహన యజమాని పై హెల్త్ డిపార్ట్మెంట్ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని విద్యార్థులు ప్రజలు కోరుతున్నారు.



# మోరంచపల్లిలో విజయ బాలాజీ గార్డెన్స్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** భూపాలపల్లి రూరల్ మండలం మోరంచపల్లి గ్రామ శివారులో ఎస్ఎం కొత్తపల్లి రోడ్డులో నూతనంగా నిర్మించిన మోకిరాల తిరుపతి రావు కు చెందిన విజయ బాలాజీ ఫంక్షన్ హాల్ ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథిగా బుధవారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరై, ఫంక్షన్ హాల్ ను కొబ్బరికాయ కొట్టి, రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేద మధ్య తరగతి కుటుంబాలకు అందుబాటు ధరలల్లో ఈ ఫంక్షన్ హాల్ లో శుభకార్యాలు చేసుకునేలా చూడాలని యజమానికి సూచించారు. అనంతరం నిర్వాహకులు ఎమ్మెల్యే కు శాలువా కప్పి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట పలువురు కాంగ్రెస్ పార్టీ నేతలు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# దేవరపల్లి మండలంలో ప్రశాంతంగా భారత్ బంద్

**-ఏ టువంటి సంఘటనలు జరగకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు**



**అక్షర విజేత, దేవరపల్లి.** తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం దేవరపల్లి మండలం లో బుధవారం నాడు సుప్రీంకోర్టు ధర్మాసనం ఎస్సీ ఎస్టీ వర్గీకరణపై ఇచ్చిన తీర్పుకు నిరసనగా చేపట్టిన భారత్ బంద్ కార్యక్రమంలో భాగంగా మండలంలో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాటసమితి, అంబేద్కర్ యూత్ తదితరుల ఆద్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపట్టి వంటా వార్పు నిర్వహించారు. మండలంలో, విద్యాసంస్థలు వ్యాపార సంస్థలు, ప్రభుత్వ ప్రయివేట్ రంగ సంస్థలు బంద్ సందర్భంగా స్వచ్ఛందంగా మూసివేసారు

# గోపాలపురం ఎమ్మెల్యే మద్ది పాటి వెంకట్ రాజును సత్కరించిన జనసేన నాయకులు





**అక్షర విజేత, దేవరపల్లి.** తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం దేవరపల్లి మండలం దేవరపల్లి గ్రామం లో కాకర్ల ఫంక్షన్ హాల్ లో గోపాలపురం నియోజకవర్గ జనసేన ఇన్చార్జి దొడ్డిగర్ల సువర్ణ రాజు అధ్యక్షతన జరిగిన నియోజకవర్గ జనసేన ఆత్మీయ సన్మాన సభలో పాల్గొన్న ఎమ్మెల్యే . మద్దిపాటి వెంకటరాజు ను జనసేన పార్టీ ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షులు కొటికలపూడి గోవిందరావు, గోపాలపురం జనసేన పార్టీ ఇంచార్జ్ దొడ్డిగర్ల సువర్ణ రాజు ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేశారు.

# గోపాలపురం మండలం భారత్ బంద్ శాంతియుతంగా జరిగింది

**అక్షర విజేత, గోపాలపురం** మండలం బుధవారం నాడు సుప్రీంకోర్ట ఇచ్చిన ఎస్సీ ఎస్టీ వర్గీకరణ పై తీర్పుకు నిరసనగా చేపట్టిన భారత్ బంద్ కార్యక్రమంలో భాగంగా మండలంలో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి, మండలంలో పలు గ్రామాల నుంచి అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. వర్గీకరణ వద్దు ఐక్యత ముద్దు అంటూ జాతీయ రహదారిపై నినాదాలు చేశారు , మండలంలో ప్రభుత్వ మరియు ప్రైవేట్ రంగాల సంస్థలు స్వచ్ఛందంగా బంధు నేపథ్యంలో మూసివేశారు.

# వైద్య కళాశాల 30 ఎకరాలలో నిర్మాణం

**-వైద్య కళాశాల నిర్మాణానికి 235 కోట్లు**

**-వికారాబాద్ జిల్లా కేంద్రంలో వైద్య కళాశాల ఏర్పాటు సంతోషకరం**

**-అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్**





**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి** వికారాబాద్ జిల్లాలో నిర్మించే ప్రభుత్వ వైద్య కళాశాల పనులకు రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ వేదమంత్రోచన మధ్య శంఖుస్థాపన గావించి, భూమి పూజలో పాల్గొన్నారు. వైద్య కళాశాల నిర్మాణ నిమిత్తం 30 ఎకరాలలో నిర్మాణాలు చేపట్టేందుకు 235 కోట్ల రూపాయలతో వివిధ పనులు చేపట్టడం జరుగుతుంది. మంజూరు అయిన నిధులతో ప్రిన్సిపల్, ఆర్ఎంఓ, సూపరిండెంట్ క్వార్టర్లతో పాటు వసతి గృహాలను నిర్మించనున్నారు. ముందుగా కార్యక్రమ ప్రాంగణంలో శాసన సభాపతికి జిల్లా కలెక్టర్ పుష్ప గుచ్ఛాలతో స్వాగతం పలికారు. శంకుస్థాపన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్ పి నారాయణ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రమేష్, వైస్ చైర్ పర్సన్ శంషాద్ బేగం, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ సుధాకర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ విశ్వనాథం సత్యనారాయణ, మాజీ శివారెడ్డి పెట్ పిఏసిఎస్ చైర్మన్ కిషన్ నాయక్, కౌన్సిలర్ జైలు పల్లి మురళి, నాయకులు పెండాల అనంతయ్య, పి మల్లేశం, చిగుర్లపల్లి బందయ్య, ఆర్ అండ్ బి ఎస్ఇ వసంత నాయక్, ఇఇ శ్రీధర్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ పద్మ, ఆర్డిఓ వాసు చంద్ర, తాసిల్దార్ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్డీఏ కూటమి తోనే రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం జరుగుతుంది

**- జనసేన పార్టీ ఆత్మీయ సన్మాన కార్యక్రమం లో**

**రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక సినిమాటోగ్రఫీ మంత్రి కందుల లక్ష్మీ దుర్గేష్ ప్రసాద్**



**అక్షర విజేత, దేవరపల్లి.** రాష్ట్రంలో అభివృద్ధి ఎన్డీఏ కూటమితోనే సాధ్యమవుతుందని రాష్ట్ర మంత్రి కందుల లక్ష్మీ దుర్గ ప్రసాద్ అన్నారు గోపాలపురం నియోజకవర్గం జనసేన పార్టీ ఆత్మీయ సన్మాన కార్యక్రమం దేవరపల్లి స్థానిక కాకర్ల కల్యాణ మండపంలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలోని జనసేన పార్టీ ఎమ్మెల్యేలు, మంత్రి కందుల దుర్గేష్ కు ఆత్మీయ సన్మానం కార్యక్రమం గోపాలపురం జనసేన పార్టీ ఇంచార్జ్ దొడ్డిగర్ల సువర్ణ రాజు అధ్యక్షతన బుధవారం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న పర్యాటక, సాంస్కృతిక, సినిమా టో గ్రాఫి మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో రాక్షస పాలన అంతమొందించడానికి జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్, తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు, భారతీయ జనతా పార్టీతో కూటమిగా ఏర్పడి రాక్షస పాలన అంతమొందించారని అన్నారు. కార్యకర్తలు మాకు ఈ అవకాశాన్ని కల్పించారని వారి చేసిన సేవలు వెలకట్టలేనివని అన్నారు. రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. రాష్ట్రంలో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేస్తామని అందులో భాగంగా రాజమహేంద్రవరం నుండి బుట్టాయిగూడెం వరకు ఉన్న పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. వైసిపి ప్రభుత్వం రైతులకు 1600 కోట్లు బకాయిలు పడ్డారని ఆ రైతులకు అధికారంలోకి వచ్చిన వెంటనే ఆ బకాయిలను ఎన్డీఏ కూటమి ప్రభుత్వం చెల్లించిందని గుర్తు చేశారు. రాష్ట్రంలో పోటీ చేసిన అన్ని స్థానాల్లో గెలిచి ప్రపంచ చరిత్ర లో జనసేన పార్టీ నిలిచిందని పేర్కొన్నారు. వైసీపీ ప్రభుత్వం పెన్షన్ ఐదు సంవత్సరాలలో 3000 ఇచ్చారని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చిన నెలలోనే 4000 రూపాయలకు పెంచిందని అన్నారు. పరిపాలనలో అనుభవం కలిగిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో కలిసి పనిచేసే రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తామన్నారు. రానున్న రోజుల్లో జనసేన పార్టీ పోరాటస్ఫూర్తితో పనిచేయాలని జనసేన శ్రేణులకు పిలుపునిచ్చారు. మాజీ డిసిసిబి చైర్మన్ కరాటం రాంబాబు మాట్లాడుతూ ప్రజలు నమ్మకాన్ని వమ్ము చేయకుండా మెట్ట ప్రాంతాన్ని అభివృద్ధి చేయడానికి కృషి చేయాలని మంత్రికి సూచించారు. గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు మాట్లాడుతూ గోపాలపురం నియోజకవర్గంలో నా విజయానికి కృషి చేసిన జనసేన పార్టీ, బిజెపి పార్టీ, తెలుగుదేశం పార్టీ నాయకులకు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేశారు, కార్యకర్తల సంక్షేమానికి శక్తి వంచన లేకుండా పనిచేస్తానని కార్యకర్తలే మాకు అండ





వారు మాకు అవకాశం ఇవ్వడం వల్ల ఈరోజు ఈ స్థానంలో ఉండటం జరిగిందని. ఈ విజయం కార్యకర్తలు విజయమని అన్నారు. తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్. ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సా మట్ల ధర్మరాజు, పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు , పర్యాటక శాఖ మంత్రి కందుల లక్ష్మీ దుర్గేష్ ప్రసాద్ కు ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు కోటికలపూడి గోవిందరావు చేతులమీదుగా ఆత్మీయ సత్కారం చేసి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ పీఏసీ సభ్యులు కనకరాజు సూరి, జనసేన పార్టీ రాష్ట్ర మహిళా కార్యదర్శి ఘంటసాల వెంకటలక్ష్మి, కరటం సాయి, కొవ్వూరు జనసేన పార్టీ ఇంచార్జ్ టీవీ రామారావు, దేవరపల్లి మండలం అధ్యక్షులు కాట్నం గణేష్, అని శెట్టి గంగరాజు, కంబాల సత్తిబాబు, చప్పటి శివ నాగ ప్రసాద్, పసుపులేటి శివ నాగ ప్రసాద్, నాయుడు దుర్గాప్రసాద్, కే మధులత, దేవరపల్లి మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఆంద్రు అనిల్, గణ్ణిమని హరికృష్ణ, సుంకర దుర్గారావు, ముళ్ళపూడి దొరాజి చౌదరి, పెనుమత్స సుబ్బరాజు, బిజెపి నాయకులు శెట్టిపల్లి నాగరాజు, కాల వెంకటరత్నం నల్లజర్ల మండల జనసేన పార్టీ అధ్యక్షులు చౌడసాని బాపిరాజు, గోపాలపురం మండలం అధ్యక్షులు పోల్నాటి రాజేంద్ర, ద్వారకాతిరుమల జనసేన పార్టీ మండల అధ్యక్షులు దాకారపు నరసింహమూర్తి, తదితర జనసేన, తెలుగుదేశం, బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## యర్నగూడెంలో గ్యాస్ వినియోగదారుల ఈకేవైసీ నమోదు శిబిరం

**అక్షర విజేత, దేవరపల్లి.** ఎల్పీజీ"(లిక్విడ్ పెట్రోలియం గ్యాస్) డొమెస్టిక్ వినియోగదారులకు హిందూస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ దేవరపల్లి డీలర్ శ్రీ పద్మశ్రీనివాస గ్యాస్ ఎజెన్సీస్ వారు గ్రామంలో గురువారం వినియోగదారుల సౌలభ్యం కొరకు ఈకేవైసీ కేంద్రాన్ని మరియు అవగాహనా శిబిరాన్ని యర్నగూడెం బస్టాండ్ సెంటర్ నందు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4గంటలవరకు సేవలు అందించే ఏర్పాటు చేస్తున్నారు.ఇప్పటికే క్షేత్రస్థాయిలో సిబ్బందితో వినియోగదారులచే ఈకేవైసీ చేయించడం జరుగుతుందని గ్యాస్ వినియోగదారులు ప్రతిఒక్కరూ ఈకేవైసి చేయించుకోవాలని వినియోగదారులు శిబిరం వద్దకు తమ గ్యాస్ పుస్తకం తీసికొనివచ్చి ఈకేవైసీ నమోదు చేసుకోవాలని ఏజన్సీ నిర్వాహకులు ముళ్ళపూడి గంగాధర్ తెలిపారు

## డ్రంక్ అండ్ డ్రైవ్ లో 8 మందికి రూ.11.200/-జరిమానా

**అక్షర విజేత సిద్దిపేట** సిద్ధిపేట ట్రాఫిక్ సీఐ ప్రవీణ్ కుమార్, సిబ్బందితో గత కొన్ని రోజుల క్రితం సిద్దిపేట పట్టణంలో నర్సాపూర్ చౌరస్తా, ఎంపీడీవో ఆఫీస్ చౌరస్తా, చౌరస్తాలలో మరియు రాజీవ్ రహదారిపై వాహనాలు తనిఖీ చేయగా, 08, మంది వ్యక్తులు మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకొని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు రాగా బుధవారం రోజు సిద్దిపేట స్పెషల్ సెకండ్ క్లాస్ జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ కాంతారావు, న్యాయమూర్తి ముందు హాజరుపరచగా విచారణ చేసి 08 మందికి ? 11,200/-వేల రూపాయల జరిమాన విధించారు.

ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిఐ ప్రవీణ్ కుమార్, మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడవదని, మరియు రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించే వాహనాలు నడపాలని, రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందన్నారు.

## రైతులకు రుణమాఫీ విషయం పై మహాధర్నా

**అక్షర విజేత పిట్లం.** పిట్లం మండల వ్యాప్తంగా కేవలం 40 శాతం మందికి రుణమాఫీ జరిగిందని, మిగతా 60% మందికి రుణమాఫీ జరగలేదని, ఈ విషయంలో గురువారం పిట్లం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో మహా ధర్నా, నిరసన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని బిఆర్ఎస్ మండల పార్టీ ప్రెసిడెంట్ వాస రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ధర్నా రాస్తారోకో కార్యక్రమానికి రుణమాఫీ కానీ రైతులు ,బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ,నాయకులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బి
ఆర్ఎస్ పార్టీ నాయకులు అన్నారం వెంకట్రాంరెడ్డి, విజయ్, జొన్న ప్రతాపరెడ్డి, హనుమంత్ రెడ్డి, మైపాల్ రెడ్డి, జొన్న శ్రీనివాస్ రెడ్డి, నారాయణరెడ్డి, రైమతుల్లా తదితరులు పాల్గొన్నారు

## బేషరతుగా అర్హులైన రైతులకు రుణమాఫీ చేయాలి

**– బి.ఆర్.ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు కొండబత్తిని జగదీశ్వర్ ఆధ్వర్యంలో వినతి పత్రాల సమర్పణ**





**అక్షర విజేత నర్సింహులపేట** ఎలాంటి షరతులు లేకుండా అర్హులైన వారికి రెండు లక్షల రూపాయల రుణమాఫీ వెంటనే అమలు చేయాలని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన వాగ్దానం ప్రకారం కాకుండా, ఇప్పుడు కొత్తగా ప్రధాన కారణాలు చెబుతున్నారు అవి

1. మీ లోన్ అమౌంట్ రెండు లక్షల పైన ఒక్క రూపాయి ఎక్కువ ఉన్నా రాదని
2. మీ రేషన్ కార్డులో ఎందరు సభ్యులు ఉన్నారో వారి మీద ఉన్న మొత్తం అమౌంట్ కలిపి రెండు లక్షల పైన ఉన్న రాదు అని
3. రేషన్ కార్డు లేకున్నా రాదని
4. ఇంట్లో ఉద్యోగులు అయి ఉన్నారాదు మరియు జాబ్ పెన్షన్ తీసుకున్నారాదు అని ఈ కారణాలు చెబుతున్నారు. ఎలక్షన్లలో రెండు లక్షలవరకు రుణమాఫీ చేస్తామని చెప్పి,ఇప్పుడు రైతులను మోసం చేయడం కాక దీన్ని ఏమంటారని. కాంగ్రెస్ వారే దీనికి సమాధానం చెప్పాలని,అర్హులైన ప్రతి రైతుకు పై నాలుగు షరతులు వెంటనే తొలగించి అర్హులైనటువంటి రైతులకు రెండు లక్షల రూపాయల వరకు రుణమాఫీ చేయాలని తాహాశీల్దార్ నాగరాజుకు మరియు వ్యవసాయశాఖ అధికారి వినయ్ కుమార్ కు వినతి పత్రాలు సమర్పించడం అయినది.ఈ కార్యక్రమంలో బిఅర్ఎస్ పార్టీజిల్లానాయకులు మాజీసర్పంచ్ బండబిక్షం రెడ్డి సంకపెల్లి నర్సింహారెడ్డి మాజీ ఎంపీటీసీ మిర్యాల వెంకన్న అల్వాల నవీన్ బోమ్మిశెట్టి నర్సయ్య వెంకటేశ్వరస్వామి దేవస్థానం మాజీ చైర్మన్ బొల్లంరమేష్ జిల్లానాయకులు యం.డి ఖాజామియా, మాజీ ఉపసర్పంచ్ కర్ల నాగన్న దాసరోజు రామాచారి ఎండి మదార్ బారిలింగయ్య కొంపెల్లినరేష్ అంకం రామకృష్ణ కొత్తసత్తిరెడ్డి మంచినీళ్ల నర్సింహారెడ్డి రాయపాటి చంద్రారెడ్డి మొదలగువారు పాల్గొన్నారు

## వైసీపీ నుంచి జనసేన పార్టీలోకి చేరికలు





**అక్షర విజేత, దేవరపల్లి:** తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గ దేవరపల్లి మండలంలో బుధవారం జరిగిన జనసేన పార్టీ ఎమ్మెల్యేల ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో దేవరపల్లి, గోపాలపురం, ద్వారకాతిరుమల, నల్లజర్ల మండలాలకు చెందిన 100 మంది వైసీపీ నాయకులు కార్యకర్తలు జనసేన పార్టీ ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షులు కోటికలుపూడి గోవిందరావు, గోపాలపురం జనసేన పార్టీ ఇంచార్జ్ దొడ్డిగర్ల సువర్ణ రాజు ఆధ్వర్యంలో జనసేన తీర్థం పుచ్చుకున్నారు వీరికి జిల్లా అధ్యక్షులు కే గోవిందరావు, పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు దేవరపల్లి కి చెందిన వైసిపి నాయకుడు మాధవరపు, వెంకటేశ్వరరావు, ఆకుల నాని, ఎర్నగూడెం మాజీ సొసైటీ చైర్మన్ పోతుల కనకరాజు తదితర వైసిపి నాయకులు కార్యకర్తలు, జనసేన పార్టీ లో చేరారు, ఈ సందర్భంగా గోపాలపురం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ దొడ్డిగర్ల సువర్ణ రాజు మాట్లాడుతూ జనసేన పార్టీ బలోపేతానికి పార్టీలో చేరిన ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కాటన్ గణేష్, చప్పటి శివనాగు ప్రసాద్, జాజి మొగ్గలా శ్రీనివాస్, సూరిశెట్టి బాలు, నాయుడు దుర్గాప్రసాద్, కాళ్ళ, వెంకటరత్నం, కంబాల సత్తిబాబు సాంబ శ్రీనివాస్, బల్లా రాము, అని శెట్టి మధు, కాళ్ల సురేష్, మద్దాల సనారీ, కౌలూరి సత్తిబాబు, రుద్ర శ్రీనివాస్, ఉన్నమట్ల సత్య కిరణ్, గ్యారఫణీంద్ర, ప్రగడ రాంబాబు, గంద్రోతు ఉమా, కడియం శ్రీనివాస్, అచ్యుత సాయి, ఉన్నమట్ల రమేష్ బాబు, పెనుమాక్క కిషోర్ బాబు, తరగల్ల శ్రీనివాస్, చిలుకూరు ఫణి, జుత్తిగ శ్రీనివాసులు, పసుపులేటి జానకిరామ్, అద్దంకి శేఖర్, ఆర్టిశెట్టి సుధాకర్ రావు, తదితరు జనసైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు,

## ప్రపంచంలోని ఎత్తయిన పర్వత శిఖరాలను అధిరోధించిన తులసిరెడ్డి కి సత్కారం

**-యువతకు ఆదర్శంగా నిలవాలని కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి**



**అక్షర విజేత, కుత్బుల్లాపూర్ :-** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, దుండిగల్ మున్సిపాలిటీ లోని భౌరంపేట్ గ్రామ యువకుడు పల్పునూరి తులసిరెడ్డి ప్రపంచంలోని ఎత్తయిన పర్వత శిఖరాలను అధిరోహించడమే లక్ష్యంగా పెట్టుకొని ఈ నెల 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఐరోపా ఖండంలోని 5642 మీటర్ల ఎత్తయిన మౌంట్ ఎల్బర్స్ శిఖరాన్ని అధిరోహించి జాతీయ జెండాను ఘనంగా ఎగురవేసారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి భౌరంపేట్ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి ని కలిసి తాను అధిరోహించిన పర్వత శిఖరాల గురించి వివరించారు. వారిని కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి శాలువాతో సన్మానించి అభినందనలు తెలియజేశారు. రాబోయే రోజుల్లో కూడా మరిన్ని శిఖరాలను అధిరోహించి యువతకు ఆదర్శంగా నిలవాలని, అలాగే మన గ్రామానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. మైనస్ 40 డిగ్రీల ఉష్ణోగ్రతలో ఎత్తయిన పర్వతాలను అధిరోహించాలంటే ప్రాణాలను సైతం ఫణంగా పెట్టడమే. దాని కోసం ఎన్నో రోజుల కఠిన శిక్షణ పొంది ఉండాలన్నారు. భౌరంపేట్ గ్రామానికి చెందిన తులసిరెడ్డి 2016 లో తన గ్రాడ్యుయేషన్ అనంతరం పర్వత శిఖరాలను అధిరోహించాలని ఆసక్తితో అప్పటి నుండి శిక్షణ పొంది మొదటి సారిగా 2022 లో ఆసియా ఖండం, భారతదేశం లోని లడఖ్ లో 3610 మీటర్ల ఎత్తయిన స్టాక్ కాంగ్రీ పర్వతాన్ని అధిరోహించారు. అదే స్ఫూర్తితో 2023 సంవత్సరంలో కాశ్మీర్ లోని 4190 మీటర్ల ఎత్తయిన గగ్రేట్ లేక్స్ ను మరియు ఆఫ్రికా ఖండంలో 5859 మీటర్ల ఎత్తయిన ఖిల్లిమంజారో పర్వతాన్ని అధిరోహించి తన సత్తా చాటారు.ఈ కార్యక్రమంలో నాయకులు తదితరులు పలుకొన్నారు

## ఎస్సీ వర్గీకరణ వ్యతిరేకిస్తూ జేఏసీ చేపట్టిన భారత్ బంద్ విజయవంతం...

**-ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఏపీ బహుజన జేఏసీ భీమవరం ...**

**-ఎస్సీ వర్గీకరణ వద్దు కలిసివుండడమే ముద్దు..**




**అక్షరవిజేత,భీమవరం:** ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తూ భీమవరం ఏపీ బహుజన్ జెఏసి ఫౌండర్ అండ్ చైర్మన్ తాళ్లూరి మధు ఆధ్వర్యంలో బుధవారం జేఏసీ నాయకులు భీమవరం ఆర్టీసీ డిపో ముందు ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేశారు..ఎస్సీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు రాజ్యాంగబద్ధంగా, న్యాయబద్ధంగా లేదని అన్నారు. ఈ వి చెన్నయ్య కేసులో సుప్రీంకోర్టు 5 మంది జడ్జిల ధర్మాసనం ఇచ్చిన తీర్పును పూర్తిగా పరిగణనలోకి తీసుకోకుండా 6గురు జడ్జిల రాజ్యాంగ స్ఫూర్తిని పరిగణలోకి తీసుకొని తీర్పును ఇచ్చారని అన్నారు. రాజ్యాంగ నిర్మాణ సభలో చైర్మన్ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ స్పష్టంగా షెడ్యూల్ కులాల జాబితా పై సభ సంపూర్ణంగా ఆమోదం తెలుపుతూ ఏదైనా ఈ ప్రభుత్వాలకు అధికరణ 341 నీ, 342 లో ఏవైనా మార్పులు చేయుటకు రాష్ట్రాలకు అనుమతి ఇవ్వలేదని అన్నారు. ఈ విషయంలో పార్లమెంట్ నిర్ణయం తీసుకొని రాష్ట్రపతి ఆమోదం పొందిన తర్వాత మాత్రమే అమల్లోకి వస్తాయని అన్నారు. ఎస్సీ ఎస్టీలకు సంబంధించి ఏవైనా రాజ్యాంగ మార్పులు నిర్ణయాలు తీసుకోవాలి అని అనుకుంటే రాష్ట్రపతి ఆమోదం తప్పనిసరనీ,ఈ వి చెన్నయ్య కేసులో సుప్రీంకోర్టు 5 మంది జడ్జిల ధర్మాసనం స్పష్టంగా ఎస్సీ, ఎస్టీల అభివృద్ధికి విద్యారంగంలో, ఆర్థిక రంగంలో, ఉద్యోగాల కోసం ఆదేశ సూత్రాలను అమలు చేసుకోవాల్సిందిగా 2004వ సంవత్సరంలో సుప్రీంకోర్టు ధర్మాసనం తీర్పునిచ్చారని అన్నారు. ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగబద్ధంగా లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో తాళ్లూరు మధు,కోన జోసెఫ్,కాటం స్టాన్లీ గంట సుందర్ కుమార్, పొన్నమండ బాలకృష్ణ, తూలూరి ప్రశాంత్,బిరుదు గడ్డ రమేష్,బాబు బేతాళ కమలాకర్, ఇది రవికుమార్, మీసాల జై రాజు, గుండె నగేష్ దుండి అశోక్,బడుగు అశోక్, మేరీ అలీషా, కుమ్మరి పూరి దుర్గ,చిగురుపాటి రాహేలు, పాలపర్తి జోనా, ఏలేటి న్యూటన్,గుంటి ప్రభు, గాతల సందీప్,పిల్లి అమూల్యరావు చిగురుపాటి రాజేష్, ముత్యం గాంధీ,తాళ్లూరి సురేష్ కుమార్, బోడిగడ్డ యెహోషువ, జొన్నల వజ్రం,బుంగ ఆదాము, పినికే శ్రీనివాస్,బుగ్గే గాంధీ,ప్రొఫెసర్ వీరయ్య, క్యాటరింగ్ శేఖర్ ఆధార్ కార్డు రాజు తదితరులు పాల్గొన్నారు.

## కంగ్టి లో ఉచిత ఆరోగ్య వైద్య శిబిరం ప్రారంభోత్సవంలో పాల్గొన్న.

## ఎమ్మెల్యే డా.పి. సంజీవ్ రెడ్డి డిసిసి ప్రధాన కార్యదర్శి పి. చంద్రశేఖర్ రెడ్డి



**అక్షరవిజేత,కంగ్టి :** సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం కంటే మండల కేంద్రంలో బుధవారం నాడు సహారా హాస్పిటల్ సంగారెడ్డి వారు నిర్వహించిన ఉచిత ఆరోగ్య వైద్య శిబిరానికి ముఖ్య అతిథులుగా నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పి సంజీవరెడ్డి వారి సోదరుడు డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి పాల్గొని శిబిరాన్ని ప్రారంభించారు.ఆ తరువాత సహారా హాస్పిటల్ మేనేజర్ డైరెక్టర్ శంకర్ మఠం గారు ఎమ్మెల్యే సంజీవరెడ్డి కి అదేవిధంగా డిసిసి ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి కి శాలువాతో సన్మానం చేసి ఆహ్వానించారు. పట్లోళ్ళ బ్రదర్స్ కూడా హాస్పిటల్ యాజమాన్యానికి శాలువాతో సన్మానించారు.మా నియోజవర్గం కంగ్టి లో ఉచిత ఆరోగ్య వైద్య శిబిరం ఏర్పాటు చేయడం చాలా సంతోషకరం అన్నారు.మండల ప్రజలు అందరు ఈ వైద్య శిబిరంలో పరీక్షలు చేసుకొని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగ్ నాథ్ సార్,మాజీ పిఏసిఏస్ చైర్మన్ మనోజ్ పాటిల్, విఠల్ రెడ్డి, డేవిడ్,సంతోష్ పటేల్, కాశీనాథ్, లక్ష్మణ్ నాయక్, దామా నాగన్న, భూమ్ రెడ్డి,మనోహర్ పాటిల్, ట్రైబల్ వెల్ఫేర్ ప్రిన్సిపాల్, వైజినాథ్ పటేల్, కుర్తే శ్రీనివాస్ రెడ్డి షేక్ హాజీ,గుండప్ప మఠం. సహారా హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ శంకర్ మఠం,వారి వైద్య బృందం పాల్గొన్నారు,శంకర్ మఠం మాట్లాడుతూ ఈ రోజు నిర్వహించిన ఉచిత ఆరోగ్య వైద్య శిబిరానికి వచ్చి మా సేవలను వినియోగించుకున్న వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజలందరికీ మరియు ఈ శిబిరాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు.

## నూతన టాబ్స్ అందజేసిన

## పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ ఐపీఎస్

**-డయల్ 100 కాల్స్ కి తక్షణమే స్పందించి వెంటనే సంఘటనా స్థలానికి చేరుకోవాలి.**

**-ప్రజల ధనమాన ప్రాణ రక్షణ ధ్యేయంగా విధులు నిర్వహించాలి.**

**అక్షర విజేత సిద్దిపేట** డయల్ 100 రాగానే ఎలాంటి అలసత్వం వహించకుండా వెంటనే సంఘటన స్థలానికి చేరుకోవాలి.



ఈ సందర్భంగా మాట్లాడుతూ రోజు ఎన్ని బ్లూ కోల్ట్స్, పెట్రో కార్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కడెక్కడ ఎన్ని బిట్స్ నడుస్తున్నాయని తెలుసుకొని ప్రాపర్ గా పెట్రోలింగ్ నిర్వహిస్తూ దొంగతనాలు జరగకుండా చూసుకోవాలని ఆదేశించారు. డయల్ 100 కాల్ రాగానే వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సమస్య పరిష్కరించాలని, బ్లూకోల్ట్స్, పెట్రోల్ కార్ నిరంతరం 24 ఎక్స్7 గస్తీ నిర్వహించాలని సూచించారు.

ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో వుంటూ ప్రజల సమస్యలను తీర్చాలని, ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించాలని సూచించారు. సిబ్బంది, అధికారులు అందరూ విధులు సక్రమంగా నిర్వహించడం ద్వారానే శాంతిభద్రతలు అదుపులో ఉంటాయని, ప్రజల ధన మాన ప్రాణ రక్షణ ధ్యేయంగా విధులు నిర్వహించాలని సూచించారు. డయల్ 100 కాల్ ద్వారా ప్రజలు పోలీస్ స్టేషన్కు రాకుండా వారు ఉన్న ప్రదేశానికి పోలీసులు సేవలందించే విధంగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పోలీసుల సేవలు తప్పనిసరిగా అవసరం అనుకున్నప్పుడు మాత్రమే ఆపద సమయాలలో డయల్ 100 కు కాల్ చేసి సేవలు వినియోగించుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో ఎస్బి ఇన్స్పెక్టర్ కిరణ్, కమ్యూనికేషన్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, కంట్రోల్ రూమ్ ఇన్స్పెక్టర్ మల్లేశం గౌడ్, ఐటీ కోర్ ఎస్ఐ నరేందర్ రెడ్డి, మరియు బ్లూ కోర్ట్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వైద్యురాలిపై హత్యాచారం దారుణం

**-మహిళల రక్షణకు కూటమి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు**

**-జనసేన పార్టీ సెంట్రెల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి**



**అక్షర విజేత చిలకలూరిపేట** చిలకలూరిపేట: జూనియర్ డాక్టర్పై హత్యాచారం సభ్య సమాజానికి తలవంపులు తెచ్చే విధంగా ఉందని, ఈ సంఘటనకు బాధ్యులైన దోషులను కఠినంగా శిక్షించాలని జనసేన పార్టీ సెంట్రెల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి తెలిపారు. బుధవారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బాలాజి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ దుర్ఘటనపై నిష్పక్షపాతంగా విచారించాలన్నారు. ఈ సంఘటనని మామూలు అత్యాచార సంఘటనగా కాకుండా, దీని వెనక ఉన్న అన్ని కోణాలపైనా సిబిఐ దర్యాప్తు చేయాలన్నారు. ఇటువంటి ఘటనలు పున రావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. కూటమి ప్రభుత్వంలో మహిళల ఆత్మగౌరవం, భద్రతకు ప్రాధాన్యత గత వైసీపీ ప్రభుత్వంలో మహిళల భద్రత గాలికి వదిలివేశారని, యాప్లకు ఇచ్చిన ప్రాధన్యత మహిళల రక్షణ విషయంలో చూపకపోవడంతో ఇబ్బందులు పడ్డారని వెల్లడించారు. దిశా చట్టాన్ని తీసుకువచ్చామని దిశ పేరుతో ప్రత్యేక పోలీస్ స్టేషన్లు అందుబాటులోకి వచ్చాయని, దిశ యాప్ ద్వారా మహిళలను సమర్ధవంతంగా రక్షించామని అన్న మాటలు నీటి మూటలే అని, ఇవి కేవలం వైసీపీ ప్రచారానికే పరిమితం అయ్యాయని ఆరోపించారు. వైసీపీ ప్రభుత్వంలో మహిళలపై ఎన్ని అఘాయిత్యాలు జరిగినా అప్పటి పాలకులు స్పందించిన దాఖలాలు లేవన్నారు. కూటమి అధికారం చేపట్టిన వెం టనే ఈపురపాలెంలో అత్యాచారం, హత్య ఘటనకు సంబంధించిన నిందితులను కేవలం 36 గంటల్లోనే పట్టుకునేలా హెూంమంత్రి వంగలపూడి అనిత చర్యలు తీసుకున్నారని గుర్తు చేశారు. . బాధిత కుటుంబానికి రూ.10లక్షలు ఆర్థిక సాయం కూడా అందించారన్నారు. రాష్ట్రంలో మహిళా సంక్షేమం, భద్రతకు కూటమి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని బాలాజి వెల్లడించారు. మహిళల ఆత్మగౌరవం, భద్రతకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఎన్నో మహిళాభ్యుదయ పథకా లు అమలు చేస్తుందని వివరించారు. డాక్టర్లకు భద్రత కల్పించేలా, వారిలో ఆత్మస్థైర్యాన్ని నింపేలా చర్యలు తీసుకున్నారని, . అన్ని ఆసుపత్రుల వద్ద పోలీస్ అవుట్ పోస్టులను ఏర్పాటు చేయటానికి, , నిరంతరం పోలీసు భద్రత కల్పించాటానికి ప్రభుత్వం సంసిద్ధమైందన్నారు.

## మేడిగడ్డ బ్యారేజ్ వద్ద వాహన తనిఖీలు

**అక్షర విజేత, మహాదేవపూర్:** మహాదేవపూర్ మండలం అంబటిపల్లి గ్రామంలోని మేడిగడ్డ బ్యారేజ్ వద్ద మహాదేవపూర్ ఎస్సై పవన్ కుమార్ ఆధ్వర్యంలో వాహన తనిఖీలు నిర్వహించారు. వాహనాల ధ్రువీకరణ పత్రాలను పరిశీలించారు సరైన పత్రాలు లేని వారికి జరిమానా విధించారు. అనుమానిత వ్యక్తులను విచారించారు. నిషేధిత పదార్థాలు అక్రమ రావణ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడకుండా వాహనదారులకు పలు సూచనలు చేశారు. నిషేధిత పదార్థాలు అక్రమ రవాణా చేసే వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ పవన్ కుమార్ తెలిపారు. వీరి వెంట మహాదేవపూర్ పోలీస్ చంద్రమౌళి .కిషన్ . మరియు సిబ్బంది ఉన్నారు.



## పాపను అత్యాచారం చేసిన నిందితున్ని

## 24 గంటలలోపు అరెస్టు చేసిన త్రీ టౌన్ పోలీసులు



**అక్షర విజేత సిద్దిపేట** నిందితుని వివరాలు అజయ్, వయస్సు 30 సంవత్సరాలు, వృత్తి పెయింటర్, గ్రామం రసూల్ పుర, గోరఖ్ పూర్ జిల్లా, ఉత్తర ప్రదేశ్ రాష్ట్రం. విద్యాసాగర్, 3 టౌన్ ఇన్స్పెక్టర్ కేసు వివరాలు తెలియపరుస్తూ.

సిద్దిపేట పట్టణం మైత్రివనం నందు నిర్మిస్తున్న గో గ్రీన్ అపార్ట్మెంట్ నందు నేపాల్ కు చెందిన వ్యక్తి వాచ్ మెన్ గా పని చేస్తూ తన భార్య, మనవరాలితో కొడుకు కూతురు నివాసం ఉంటున్నాడు. తేది: 19 తారీకు.8వ నెల. నాడు మధ్యాహ్నం అందాజ 12.00 గంటల సమయంలో అదే అపార్ట్మెంట్ నందు పెయింటింగ్ పని చేయుచున్న ఉత్తర ప్రదేశ్ రాష్ట్రం గోరఖ్ పూర్ జిల్లా రసూల్ పురా గ్రామనికి చెందిన అజయ్, అనే వ్యక్తి వాచ్ మెన్ యొక్క 03 సంవత్సరాల వయస్సు గల మనుమరాలిని అడిస్తానని చెప్పి తన రూంలోకి తీసుకపోయి అత్యాచారం చేయగా పాప ఏడుస్తుండడంతో వాచ్ మెన్ వెళ్ళి చూసి మనవరాలిని ఎత్తుకొని వెంటనే పోలీసులకు సమాచారం అందించగా రిటౌన్ ఇన్స్పెక్టర్ మరియు సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి వెళ్లి పూర్తి విచారణ జరిపి పాపను సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రికి పంపించడం జరిగింది.

పై సంఘటన విషయంలో కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించి కేసు పరిశోధనలో భాగంగా పై నిందితున్ని తేదీ:
20 తారీకు-08 నెల- పొన్నాల బ్రిడ్జ్ వద్ద ఏదైన వాహనం ఎక్కడానికి నిలబడి ఉండగా పట్టుకోని విచారించి అరెస్ట్ చేసి జ్యుడీషియల్ రిమాండ్ కు పంపించడం జరిగిందని త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్ ఒక ప్రకటనలో తెలిపారు.చికిత్స పొందుతున్న పాప ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉంది, ఎలాంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని డాక్టర్లు తెలిపారు.

పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ, ఐపీఎస్ త్వరగా అన్ని కోణాలలో ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి టెక్నికల్ మరియు ఫారెన్సిస్ ల్యాబ్ రిపోర్ట్స్ త్వరగా తెప్పించి కేసులో త్వరగా చార్జిషీట్ వేసి ఫాస్ట్ ట్రాక్ కోర్టులో ట్రాయల్ నిర్వహించి బాధితురాలు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

## ప్రజల ప్రాణాలను

## కాపాడే డాక్టర్లకే రక్షణ లేదు

**-చట్టాలను కఠినంగా అమలు చేయాలి.**

**-దోషులను శిక్షించాలి - ప్రగతిశీల మహిళా సంఘం డిమాండ్**




**అక్షర విజేత /బుట్టాయిగూడెం.** బుట్టాయిగూడెం మండల కేంద్రంలో ప్రగతిశీల మహిళా సంఘం మరియు ప్రగతిశీల యువజన సంఘాల ఆధ్వర్యంలో భారీ ప్రదర్శన జరిగింది. బస్టాండ్ సెంటర్లో జరిగిన సభలో పిఓడబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు వెట్టి భారతి , డివిజనల్ అధ్యక్షురాలు కారం లక్ష్మి , పి వై ఎల్ జిల్లా నాయకులు తగరం బాబురావు లు మాట్లాడుతూ ఈ నెల 9 వ తారీఖున కలకత్తాలో ఆర్ జి మెడికల్ కాలేజ్ ఆసుపత్రి ట్రైనీ వైద్యురాలి పై అమానుషంగా అత్యాచారం జరిపి హత్య చేశారని, ఆ సంఘటనను ఆసుపత్రి సూపరిండెంట్ ఆత్మహత్య చేసుకున్నట్లుగా చిత్రీకరించాలని చూశాడని ఇది దుర్మార్గమైన చర్య అని అన్నారు. ప్రజల ప్రాణాలను కాపాడే డాక్టర్ల ప్రాణాలకు రక్షణ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలపై అత్యాచారాలు విపరీతంగా పెరిగిపోతున్నాయని కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు అత్యాచారాలను అరికట్టడంలో పూర్తిగా విఫలం అవుతున్నాయని విమర్శించారు.
ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర నాయకులు సరియం రామ్మోహన్ మాట్లాడుతూ రోజు రోజుకి మహిళలపై అత్యాచారాలు పెరిగిపోతున్నాయని , హాస్పటల్లో ఉన్న డాక్టర్లకే రక్షణ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. కొన్ని కార్పొరేట్ సంస్థలు భారతదేశాన్ని శాసిస్తున్నాయని , సినిమాలు మరియు టీవీలు సమాజాన్ని పక్క దారి పట్టిస్తున్నాయని అన్నారు. చిన్న చిన్న పిల్లలపై కూడా అత్యాచారాలు జరుగుతున్నాయని , చట్టాలను కఠినంగా అమలు చేయాలని ఆయన కోరారు. అత్యాచార సంఘటన జరిగి ఇన్ని రోజులు అవుతున్న ఇప్పటివరకు కూడా రాష్ట్ర ప్రభుత్వం కానీ, కేంద్ర ప్రభుత్వం కానీ సరిగా స్పందించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు . సమాజం లోని ఇలాంటి సంఘటనలను పునరావృతం కాకుండా అందరూ ఖండించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు వెట్టి సుబ్బన్న , కారం రాఘవ , ఐ ఎఫ్ టి యు రాష్ట్ర నాయకులు కె వి రమణ , పి నాగేశ్వరరావు ధర్మల లక్ష్మీ , సరియంఅనిత మరియు పూనెం రాముడు తదితరులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాలకు ప్రతి ఒక్కరు

## దూరంగా ఉండాలి : పేట ఎస్సై శంకర్.

**అక్షర విజేత,పెద్ద శంకరంపేట్:** పెద్ద శంకరంపేట్ మత్తు పదార్థాలకు ప్రతి ఒక్కరు దూరంగా ఉండాలని పెద్ద శంకరంపేట ఎస్సై శంకర్ అన్నారు.. బుధవారం పెద్ద శంకరంపేటలోని పుత్తలూరు. అండర్ పాస్ బ్రిడ్జి వద్ద ప్రజలకు యాంటీ డ్రగ్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంజాయి మత్తు పదార్థాల వలన కలిగే అనర్థాల గురించి వివరించారు.. నేరాలు శిక్షలు గురించి ప్రజలకు వివరించారు.. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది. తదితరులు పాల్గొన్నారు.



# పొరపాటున అసెంబ్లీ స్పీకర్ అకౌంట్ లో రైతు రుణమాఫీ అమౌంట్ జమ

-టెక్నికల్ సమస్య వలన రైతు రుణమాఫీ రూపాయలు స్పీకర్ అకౌంటు లోకి వచ్చాయి

-రుణమాఫీ రూపాయలను తిరిగి బ్యాంకు ద్వారా ప్రభుత్వానికి వాపస్

-జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్

-సామాన్య రైతుల అకౌంట్ లోకి ఎందుకు జమ కాలేదని రైతుల ఆవేదన



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి** వికారాబాద్ జిల్లాలో రాష్ట శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ బ్యాంకు ఖాతా నెంబర్ కు రైతు రుణమాఫీ పథకం క్రింద 1,50,863 రూపాయలు పొరపాటున జమ చేయబడినవని జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్ ఒక ప్రకటనలో తెలిపారు.డి సి సి బి బ్యాంకు, తాండూర్, వారి టెక్నికల్ సమస్య వలన ఈ అమౌంట్ గడ్డం ప్రసాద్ కుమార్ బ్యాంకు ఖాతాలోకి జమ అయినది. ఈ విషయంపై స్పీకర్ ప్రసాద్ కుమార్ స్పందిస్తూ నా బ్యాంకు అకౌంట్ కు పొరపాటున వచ్చిన రూపాయలను తిరిగి అదే బ్యాంక్ ద్వారా ప్రభుత్వానికి వాపసు చేస్తునట్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఇదిలా ఉండగా సామాన్య రైతుల రైతు రుణమాఫీ ఎందుకు కాలేదని తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు.

# ఘనంగా చిట్టెం వెంకటేశ్వర్ రెడ్డి, జయంతి వేడుకలు



**అక్షర విజేత/మరికల్/ ధన్వాడ.** చిట్టెం వెంకటేశ్వర రెడ్డి 58 వ జయంతి ని పురస్కరించుకొని పేట జిల్లా యందు బుధవారం ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు, అనంతరం పేట జిల్లా ప్రభుత్వ ఆస్పత్రి వద్ద రోగులకు పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు, కాంగ్రెస్ పార్టీ కార్యాలయం దగ్గర ఏర్పాటు చేసిన జయంతి కార్యక్రమంలో పేట జిల్లా ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి, కుంబం శివకుమార్ రెడ్డి, అభిజిత్ రెడ్డి మాట్లాడుతూ చిట్టెం వెంకటేశ్వర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవ, నారాయణపేట జిల్లా మరియు మక్తల్ నియోజకవర్గ అభివృద్ధికి తాను పాటుపడిన విషయాలను గుర్తు చేశారు, ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి 10/10 జిపిఏ సాధించిన విద్యార్థులకు ఆర్థిక సహాయం అందించారు, ఈ కార్యక్రమంలో పేట జిల్లాలో వివిధ గ్రామాలకు చెందిన ప్రజలకు సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. అదేవిధంగా రక్త దానం శిబిరం నిర్వహించారు.కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు రక్తదానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పేట జిల్లా మరికల్, ధన్వాడ, దామరగిద్ద, తదితర మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పనులు నాణ్యతయుతంగా ఉండాలి

**జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్**



పాఠశాలలో చేపట్టిన పండ్లను పరిశీలిస్తున్న అడిషనల్ కలెక్టర్



– సిసి రోడ్డు . మురుగు కాల్వల నిర్మాణాన్ని పరిశీలిస్తున్న అధికారుల బృందం

**తాండూర్, అక్షర విజేత:** అమ్మ ఆదర్శ పాఠశాలల్లో చేపడుతున్న పనులు నాణ్యతయుతంగా ఉండాలని జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్ తెలిపారు. బుధవారం తాండూరు మున్సిపాలిటీ పరిధిలోని రాఘవేంద్ర కాలనీ, ఆంతారం గ్రామంలో అమ్మ ఆదర్శ పాఠశాల కింద జరుగుతున్న వివిధ పనులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అమ్మ ఆదర్శ పాఠశాలలో ఒకే మరుగుదొడ్డి ఉండడం వల్ల విద్యార్థులకు ఇబ్బందికరంగా ఉంటుందని, అదనంగా మరుగుదొడ్డి నిర్మాణలు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో కు సూచించారు. మరుగుదొడ్లకు బిగించిన ప్లైవుడ్ డోర్లను తొలగించి వాటి స్థానంలో వేరే వాటిని బిగించాలని ఆయన తెలిపారు. మరుగుదొడ్లకు నీటి సరఫరా తప్పనిసరిగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. అంగన్వాడీలలో చేపడుతున్న పనుల్లో భాగంగా పెయింటింగు, లైట్లు, ఫ్యానులు, బోర్డు సౌకర్యాలను కచ్చితంగా కల్పించాలని ఆయన అధికారులకు సూచించారు. డి ఎం ఎఫ్ టి నిధులతో వేసిన బోర్ వెల్, సీసీ రోడ్లను ఆయన పరిశీలించారు.

# కిడ్నాప్ అయిన అమ్మాయిని కాపాడిన మద్దూర్ పోలీసులు



**అక్షర విజేత సిద్దిపేట** చేర్యాల సీఐ ఎల్. శ్రీను వివరాలు తెలియపరుస్తూ తీగల రాజశేఖర్ రెడ్డి వయస్సు 30 సంవత్సరములు నివాసం గూగుల్లపల్లి గ్రామం, మండలం ఏటూరు నాగారం, జిల్లా ములుగు, నాలీబాల శిరీష తండ్రి చందర్ రావు, వయస్సు 23 సంవత్సరాలు గ్రామం ఎర్రబెల్లి, మండలం వెలర్, మండలము హన్మకొండ, పై ఇరువురు హైదరాబాద్ కుకట్పల్లిలోని ఆస్పిరో ఫార్మసిటికల్స్ కంపెనీలో పనిచేయుచున్నారు అతను నిన్న తేదీ:20తారీకు-08నెల- నాడు రాజశేఖర్ రెడ్డి, అమ్మాయికి మాయ మాటలు చెప్పి భయభ్రాంతులకు గురిచేసి కిడ్నాప్ చేసుకొని మద్దూరు మండలం జల్లగూడెం గ్రామానికి తన స్నేహితుని ఇంటికి తీసుకొని వచ్చినాడు, రాజశేఖర్ రెడ్డి ప్రవర్తనలో మార్పు గమనించిన అమ్మాయి బుధవారం ఉదయం 7 గంటలకు డయల్ 100 కు కాల్ చేసి తనను కిడ్నాప్ చేసినాడని తెలుపగా డయల్ 100 కాల్ చేయగా వెంటనే స్పందించిన మద్దూర్ ఎస్ఐ షేక్ మహబూబ్, ఏఎస్ఐ జగదీశ్వర్ హుటాహుటిన గ్రామానికి వెళ్లి ఇరువురిని పోలీస్ స్టేషన్ తీసుకొని వచ్చినారు. విచారణ జరుపగా కూకట్పల్లి పోలీస్ స్టేషన్లో కేసు నమోదు అయినట్లు తెలుసుకొని కూకట్పల్లి పోలీసులకు అప్పగించడం జరిగింది.డయల్ 100 కాల్ కు వెంటనే రెస్పాండ్ అయి కిడ్నాప్ అయినా అమ్మాయిని కాపాడినందుకు పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ, ఐపీఎస్ మద్దూర్ ఎస్ఐ మరియు ఏఎస్ఐని అభినందించారు.

# మాదకద్రవ్యాల నిర్మూలనకు అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి



**అక్షర విజేత సిద్దిపేట** బుధవారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన మాదకద్రవ్యాల నియంత్రణ జిల్లా స్థాయి కమిటీ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో కమిషనర్ ఆఫ్ పోలీస్ డా.అనురాధ మాట్లాడుతూ జిల్లాలో ఈ సంవత్సరం ఇప్పటివరకు 28 గంజాయి కేసులను నమోదు చేయడం జరిగిందని సిద్దిపేట వన్ టౌన్, గజ్వేల్, ములుగు మరియు గౌరారం పోలీస్ స్టేషన్లో పరిధిలో కేసులు నమోదు అవుతున్నాయని అన్నారు. ముఖ్యంగా బీహార్, ఉత్తరప్రదేశ్ తదితర రాష్ట్రాల నుండి వచ్చే కూలీల ద్వారా రెండు, మూడు కిలోల స్థాయిలలో గంజాయిని తీసుకువచ్చి ఇక్కడి లేబర్లకు ఇస్తున్నారని అన్నారు. హుస్నాబాద్ ప్రాంతంలో గంజాయి, మత్తు పదార్థాలు కలిపిన బిస్కెట్లు, నల్లబెల్లం అక్కడక్కడ కనిపిస్తున్నాయని అన్నారు.

సిద్దిపేట పట్టణంలో ఒక ఆర్ఎంపీ డాక్టర్ పెయిన్ కిల్లర్ లో మాదకద్రవ్యాలను మిక్స్ చేసి పేషెంట్లను మాదక ద్రవ్యాలకు బానిసలను చేస్తున్నట్టు అనుమానంగా ఉందని డ్రగ్స్ నిర్మూలనలో సంబంధిత శాఖల సపోర్ట్ అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాల ప్రభావానికి జిల్లా ప్రజలు దూరంగా ఉండేలా పోలీస్, విద్యా, వైద్య ఆరోగ్య, ఎక్సైజ్, వ్యవసాయ, డాగ్స్ నియంత్రణ మరియు అటవీశాఖ అధికారులు సమన్వయంతో పని చేయాలని అన్నారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు మరియు కళాశాలల్లో వెంటనే యాంటీ డ్రగ్ కమిటీలను ఏర్పాటు చేసి మాదకద్రవ్యాలు తీసుకోవడం వల్ల జరిగే అనర్థాలను విద్యార్థులకు వివరించాలని అలాగే మాదకద్రవ్యాలు సరఫరా కాకుండా నిఘాపెట్టాలన్నారు.

జిల్లాలో ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలలో మరియు కళాశాలలలో యాంటీ డ్రగ్స్ కమిటీలను వేయడం జరిగిందని ప్రైవేట్ పాఠశాలలు మరియు ప్రైవేట్ కళాశాలలలో కూడా వెంటనే యాంటీ డ్రగ్ కమిటీలను చేయాలని లేకపోతే చర్యలు తీసుకుంటామని అన్నారు. పాఠశాలలలో మాదకద్రవ్యాల వలన కలిగే నష్టాలపై చిన్నారులకు క్విజ్, ఉపన్యాసం, వ్యాస రచన పోటీలను నిర్వహించాలని అన్నారు.

చిన్నారులు తినే చాకోలెట్లలో కూడా డ్రగ్స్ కలిపి పిల్లలు వాటినే తినేలా చేస్తున్నారని, పాఠశాలలకు వంద మీటర్ల దూరంలోపు చాక్లెట్లు అమ్మ షాపులను తొలిగించాలని అన్నారు బీహార్, ఉత్తరప్రదేశ్ లాంటి ఉత్తర భారతదేశం నుండి వచ్చిన కూలీలపై ప్రత్యేక నిగా ఉంచాలని, మెడికల్ షాప్ లో నిషేధిత డాగ్స్ అమ్మకుండా చర్యలు తీసుకోవాలని, పెయిన్ కిల్లర్స్ లలో నిషేధిత డ్రగ్స్ కల్పిఇచ్చే ఆర్ఎంపీలపై నిగా పెట్టాలని అన్నారు. మాదకద్రవ్యాల ప్రలోభాలకు గురైన వారికి కౌన్సిలింగ్ మరియు ట్రీట్మెంట్ ఇచ్చేందుకు సిద్దిపేట ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో ప్రత్యేక సదుపాయం ఉందని దానిని ప్రజలు ఉపయోగించుకోవాలని అన్నారు. అదేవిదంగా వైద్య ఆరోగ్య శాఖ వారు ఫీవర్ సర్వే చేసినప్పుడు ఎవరైనా దగ్గ బానిసలు కనబడితే ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ లోని డ్రగ్స్ అడిక్షన్ సెంటర్లో చేర్పించాలని అన్నారు. వ్యవసాయ అధికారులు, అటవీశాఖ అధికారులు గంజాయి సాగు జరగకుండా చూడాలని అన్నారు. వివిధ ప్రచార మాధ్యమాల ద్వారా డ్రగ్స్ నియంత్రణపై అవగాహన కల్పించాలని అన్నారు. మాదక ద్రవ్యాలకు సంబంధించి ఎలాంటి ఫిర్యాదుల నైనా, సమాచారం నైనా 1908 కు అందించాలని సూచించారు.

ఈ సమావేశంలో జిల్లా అటవీ శాఖ అధికారి శ్రీనివాస్, సిద్దిపేట, గజ్వేల్ ఆర్డీవోలు సదానందం, బన్సీలాల్, సిద్దిపేట ఏసీపీ మధు, డీఈఓ శ్రీనివాస్ రెడ్డి, ఎక్సైజ్ సూపరింటిండెంట్ శ్రీనివాస్, జిల్లా వ్యవసాయ అధికారి మహేష్, డ్రగ్ ఇన్స్పెక్టర్ వినయ సుష్మి, జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయ సూపర్డెంట్ విజిత, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కోహెడ మండలం బస్వాపూర్ లో ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమం

**ముఖ్య అతిథిగా హాజరైన రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**



**అక్షర విజేత సిద్దిపేట:** కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి, డి ఎం హెచ్ ఓ, కోహెడ ప్రైమరీ హెల్త్ సెంటర్ డా,, నిమ్ర , బస్వాపూర్ ఉప కేంద్రం సాత్విక ,ఇతర మండల అధికారులు మంత్రి పొన్నం ప్రభాకర్ బస్వాపూర్ పల్లె దవాఖానా ప్రారంభించుకున్నాం అందరికీ శుభాకాంక్షలు ఆరోగ్యమే మహాభాగ్యం అందరూ ఆరోగ్యంగా ఉండాలంటే డాక్టర్ల సలహాలు పాటించాలి సామాజిక బాధ్యత అందరి వద్ద ఉండాలి పాత టైర్లు , పాత గోళాలు ఉంటాయి..వాటిని తొలగించండి నీళ్ల నిల్వ లేకుండా చూసుకోవాలి దోమలను నివారించాలి యువత కోరుతున్న గ్రామ పంచాయతీ ఎంత చేసిన మీ అందరి సహకారం ఉండాలి.ఎవరి ఇళ్లు వారు పరిశుభ్రంగా చేసుకొని మీ కాలనీలు యూనిటీ గా శుభ్రంగా ఉంచుకోవాలి.గ్రామంలో జ్వరం కేసులు అధికంగా ఉన్నాయి..అందరూ జాగ్రత్తగా వ్యవహరించాలి డాక్టర్లు అప్రమత్తంగా ఉండాలి స్వచ్ఛ ధనం - పచ్చదనం లాంటి కార్యక్రమాలు చేపట్టినప్పటికీ సంవత్సరం పొడవునా శుభ్రంగా ఉంచుకునేది మీరే పల్లె దవాఖానా ను ఉపయోగించుకోండి అందరూ బాగుండాలి బీపీ కేసులు ఎక్కువగా వస్తున్నాయి వంట వండేటప్పుడు ,పెరుగు తినేటప్పుడు వాటిలో ఉప్పు వేసుకోవద్దు శరీరానికి నష్టం చేకూరుస్తుంది ఆయిల్ తక్కువగా వాడాలి బీపీ వల్ల షుగర్ ,కిడ్నీలు ఫెయిల్ అయి డయాలసిస్ కి దారి తీస్తుంది అందరూ బీపీ చెక్ చేసుకున్న తరువాత టాబ్లెట్స్ వాడాలి ఇతర వ్యాధులు రాకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలి ఇది ఒకరికి పరిమితం కాదు అందరూ పాటించాలి. ఆరోగ్యం వైద్యో నారాయణ హరి..డాక్టర్లు దేవుడితో సమానం మన ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి డాక్టర్లు చెప్పేది పాటించాలి వేడి అన్నం తినాలి..హెల్తీ ఫుడ్ తీసుకోవాలిఈ నియోజకవర్గంలో 30 మేజర్ గ్రామ పంచాయతీ లు ఉన్నాయి.అన్ని గ్రామాల్లో ప్రైమరీ హెల్త్ సెంటర్లు ,ఓపెన్ జిమ్ లు పెట్టాలని నిర్ణయం తీసుకున్నాం సిద్దిపేట జిల్లాలో హుస్నాబాద్ నియోజకవర్గంలో 100 శాతం గ్రామాల్లో 500 మంది ఒకేసారి తినే విధంగా స్టీల్ బ్యాంక్ ఏర్పాటు చేస్తాం..మహిళా సంఘాలకు మైంటనేన్స్ ఇస్తాం ప్లాస్టిక్ వాడద్దు అనే నినాదం తో ముందుకు పోతున్నాం అందరూ నియమాలు పాటిస్తేనే ఆరోగ్యంగా ఉంటాం..

# బాసరలో శాంతియుత ర్యాలి

## -నేడు బాసర బందుకు పిలుపు



**అక్షర విజేత : నిర్మల్ జిల్లా : బాసర** నిర్మల్ జిల్లా బాసర మండలంలో బుధవారం ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం నుండి బాసరలో ఉన్న పాఠశాలలు అన్ని శాంతియుతరాలు చేసి భారత్ బంద్ పిలుపు మేరకు పాఠశాలలన్నీ బందు చేయడం జరిగింది తర్వాత బాసర నుండి భైంసాయిసే వర్గీకరణ శాంతియుత పోరాటంలో పాల్గొనడం జరిగింది. ఇందులో ఎసి మాల సంఘం అధ్యక్షుడు కొతారి భూమన్న క్యాషియర్ అల్లం అనిల్ మరియు మెంబర్లు పద్మారావు అమూల్ మహేష్ ప్రసాద్ దేవరావు సాయి సంజు తదితరులు పాల్గొన్నారు

గళం విప్పిన నీలం ఐక్యతరంగం భైంసా పట్టణంలో నీలిమయం ఈరోజు భారత బంద్ పిలుపు మేరకు వేళా సంఖ్యలో ప్రజల హాజరయ్యి సుప్రీంకోర్టు రాష్ట్రాలకు ఇచ్చిన ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ అధికారాన్ని నిరాశిస్తూ దీనిమీద రివ్యూ పిటిషన్ వెయ్యాలి కేంద్ర ప్రభుత్వం వెంటనే ఆర్డెన్స్ తీసుకొచ్చి దీనిని ఆపాలని ఎస్సీ ఎస్టీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ముధోల్ నియోజకవర్గం గ్రామం బాసర బాసర మండల కేంద్రం గల మరి నాయకులు అధ్యక్షుడు కుతారి భూమన్న క్యాషియర్ అనిల్ మరియు అమూల్ పద్మారావు దేవరావు అనిల్ ముత్తి ప్రవీణ్ సాయి సుమన్ అనిల్ సంజీవ్ సాయి పందరి ప్రేమ్ ప్రవీణ్ అజయ్ మరియు సంఘం నాయకులు వర్గీకరణ దేశ సమగ్రత ఐక్యతకు భంగం లాంటిదని కులాలని విడదీసి ఎటువంటి చట్టమైన దేశానికి సమాజానికి సేయస్కరం కాదని భైంసా పట్టణంలో బుధవారం నుంచి ఆర్డిఓ ఆఫీస్ వారికి శాంతియుత ర్యాలీ నిర్వహించి మెమోరండం ఇచ్చి సంపూర్ణ బంద్ పాటించడం జరిగింది

# విద్యార్థుల సంఖ్య కనుగుణంగా ఉపాధ్యాయులను సర్దుబాటు చేయాలి .టి .పి టి .ఎఫ్.



**అక్షర విజేత సిద్దిపేట** సిద్దిపేట జిల్లాలో ప్రభుత్వ ఉన్నత , ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థులు అధిక సంఖ్యలో ఉన్నందున ఆయా పాఠశాలకు ఉపాధ్యాయులను సర్దుబాటు చేయగలరని జిల్లా విద్యాశాఖ అధికారి గారికి తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా శాఖ ప్రాతినిధ్యం చేయనైనది. జిల్లాలోని అధిక సంఖ్య గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాయపోల్, ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల సిద్దిపేట, మరియు ప్రభుత్వ నూతన ఉన్నత పాఠశాల సిద్దిపేటలకు మరియు కొన్ని ప్రాథమిక పాఠశాలలు సిద్దిపేట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల , ఇందిరా నగర్ , పెద్దకోడూరు, హనుమాన్ నగర్ ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థులు అధిక సంఖ్యలో ఉన్నందున ఆయా పాఠశాలలకు వెంటనే ఉపాధ్యాయుల సర్దుబాటు చేసి విద్యారంగ అభివృద్ధి కోసం కృషి చేయాలని జిల్లా అధ్యక్షులు సిహెచ్ విజయేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కే. తిరుపతి కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు జి. తిరుపతిరెడ్డి ,రాష్ట్ర కౌన్సిలర్ పొనమల్ల రాములు, ఆర్. పద్మయ్య ,జిల్లా నాయకులు ఎ.నర్సింహారెడ్డి ,జి.శివాజీ ,ఆర్. మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల నిర్మూలన పై అవగాహన సదస్సు

## “డ్రగ్స్ తరిమికొడదాం.. యువతని కాపాడుకుందాం”





**అక్షర విజేత అదిలాబాద్ టౌన్:** అదిలాబాద్ పట్టణంలోని గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలో మాదకద్రవ్యాల నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆంటీ హ్యూమన్ ట్రాఫిక్ యూనిట్ సిఐ పి చంద్రశేఖర్, మరియు వన్ టౌన్ ఎస్సై ఎస్ అశోక్ ల ఆధ్వర్యంలో ఉన్న చట్టాల గురించి, సైబర్ నేరాల గురించి, గంజాయి ఇతర మత్తు పదార్థాలు, గంజాయి జూదం, కల్తీ కల్లు,(అల్ప్రా జోలం & డైజో ఫార్మ్)ఈవిటీజింగ్ నూతన చట్టాల గురించి సి ఐ అవగాహన కల్పించారు.తెలియని వయసులో గంజాయి జూదం మట్కా 24 అవర్స్ లో 16 గంటలు సెల్ ఫోన్లు చాటింగ్ అంటూ జీవితాలు నాశనం చేసుకోవద్దని, సెల్ ఫోన్లు మంచినీవి పోయించుకోవచ్చు చెడుని ఉపయోగించుకోవచ్చు మీ పైనే ఆధారపడి ఉంటుంది. తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తుంచుకొని ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని సూచించారు. పెద్దలను గురువులను గౌరవించాలని సూచించారు. ఇష్టపడి చదివే వారు తప్పకుండా ప్రయోజకులు అవుతారని జీవితంలో మంచిగా స్థిరపడతారని తెలిపారు. తాత్కాలిక ఆనందం గురించి జీవితాన్ని నాశనం చేసుకోవద్దని ,క్లాస్ రూమ్ లలో అందరితో క్రమశిక్షణతో మెలగాలని చదువుపైనే దృష్టి సాధించాలని కలిసి ఉండాలని ఏదైనా సమస్య ఉంటే వెంటనే సంబంధిత క్లాస్ టీచర్కు లేదా ప్రిన్సిపాల్ కు తెలియపరచాలి. 100 లేకపోతే ను కానీ సంప్రదించాలని సూచించారు. ఎవరైనా కావాలని మీ గ్రామం లోని వ్యక్తులు ఎవరైనా గంజాయి జూదం చేష్టలు చేసిన అవమానకరంగా మాట్లాడిన వెంటనే డయల్ 100 కు ఫోన్ చేయాలని , మరియు మీ మీ తండ్రులు, మీ బ్రదర్స్ గాని, సంబంధీకులు ఎవరైనా ఫోన్లో లింకులు ఓపెన్ చేసి అపరిచిత లింకులు వచ్చినప్పుడు మీ ఫోన్ ద్వారా డబ్బులు మోసం పోయినప్పుడు వెంటనే ఆర్థిక నేరాలకు సంబంధించిన 1930 నెంబర్ కి వెంటనే గంటలోపు సమాచారం ఫోన్ చేసి సమాచారం అందించాలని సూచించారు, తద్వారా తిరిగి డబ్బులు పొందవచ్చునని తెలిపారు. క్రమశిక్షణ, ఉన్నతనమైన లక్షణాలు జీవితంపై ఒక గోల్ తో ముందుకు సాగాలని సూచించారు. నేరాలు వాటియొక్క ప్రాముఖ్యత గురించి, దాని యొక్క పరిణామాల గురించి, ఇవి టీజింగ్, గుడ్ టచ్, బాడ్ టచ్ తదితర అంశాల గురించి, సోషల్ మీడియా దాని యొక్క పరిణామాల గురించి, సైబర్ సెక్యూరిటీ, మైనర్ డ్రైవింగ్, ప్రాముఖ్యత, సమాజంలో జరుగుతున్న నేరాలు వాటి నుండి ఎలా రక్షణ పొందాలి అనే అంశాల గురించి, సెల్ఫ్ కాన్ఫిడెన్స్, సెల్ఫ్ డిఫెన్స్, అంశాల పై అవగాహన కల్పించారు. ఇట్టి కార్యక్రమంలో ప్రిన్సిపల్ అనిల్ కామ్డే ఉపాధ్యాయులు సురేష్, హరి రామ్ ,చంద్రశేఖర్, పిడి ప్రతాప్ సింగ్, జ్యోతి, రజిత,సిసిఎస్ హెడ్ కానిస్టేబుల్ పి. గంగారెడ్డి, పిసి జోగేంద్ర సింగ్, కానిస్టేబుల్ రాద, కానిస్టేబుల్ వహీద్, హెూం గార్డ్ సతీష్ , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన సీఐ రమేష్ కు సన్మానం

**అక్షర విజేత జైనూర్ ప్రతినిధి:** కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ మండలం కేంద్రంలో కొత్తగా వచ్చిన జైనూర్ సీఐ రమేష్ ను బుధవారం మహేబూబ్ బాబా సుల్తాన్ పాషాఖాన్ మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానం చెయ్యడం జరిగింది. శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. చట్టాన్ని అతిక్రమించిన ఎంత వారైనా చర్యలు తీసుకొని న్యాయం పక్షాన నిలబడాలని అన్నారు. ఈ సన్మానం కార్యక్రమంలో నార్నూర్ మండల కు చెందిన మహేబూబ్ బాబా సుల్తాన్ ఖాన్ ఫెరోజ్ ఖాన్ షేక్ సర్వర్ సహేబ్ పాషాఖాన్ పాల్గొన్నారు



# కరీంనగర్ మున్సిపల్ కమిషనర్ గా చాహత్ బాజ్ పాయ్ బాధ్యతలు స్వీకరణ.



**అక్షర విజేత,కరీంనగర్:** కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ నూతన కమీషనర్ గా వెయిటింగ్ లో ఉన్న 2019ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన చాహత్ బాజ్‌పాయ్‌ను నియమిస్తూ ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రంలో ఐఏఎస్‌ల బదిలీలలో భాగంగా... కరీంనగర్ మున్సిపల్ ఇంచార్జి కమీషనర్ గా విధులు నిర్వహిస్తున్న ప్రఫుల్ దేశాయ్ స్థానంలో చాహత్ బాజ్‌పాయ్‌ని నియమించింది. చాహత్‌బాజ్‌పాయి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐఏఎస్ క్యాడర్‌లో ఏలూరు అసిస్టెంట్ కలెక్టర్‌గా, నంధ్యాల సబ్ కలెక్టర్‌గా పనిచేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐఏఎస్ క్యాడర్ నుంచి తెలంగాణ రాష్ట్ర ఐఏఎస్ క్యాడర్‌కు గత సంవత్సరం మార్చి 2న బదిలీ అయ్యారు..తెలంగాణ కు కేటాయించిన తరువాత మొదటి పోస్టింగ్ కొమురం భీం అసిఫ్ బాద్ అడిషనల్ కలెక్టర్ గా , ఉట్నూర్ ఐ టి డి ఏ ( ఇంటిగ్రేటెడ్ ట్రైబల్ డెవలప్మెంట్ ఏజెన్సీ ) ప్రాజెక్టు ఆఫీసర్ గా విధులు నిర్వహించారు...ఈ మేరకు ఆమెను కరీంనగర్ మున్సిపల్ కమిషనర్ గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. బుధవారం బాధ్యతలను స్వీకరించారు.

### ఐఏఎస్ చాహత్ బాజ్‌పాయ్ జీవిత చరిత్ర

చాహత్ బాజ్‌పాయ్ 14 డిసెంబర్ 1994న జన్మించింది. ఆమె మధ్యప్రదేశ్‌లో పుట్టి పెరిగింది. తల్లి పేరు ఉష మరియు తండ్రి పేరు ఆర్పీ బాజ్‌పాయ్. ఆమె వయసు 29 సంవత్సరాలు ఆమె 2019లో జరిగిన ఐఏఎస్ పరీక్షలో 59 ఎయిర్ బెస్ట్ ర్యాంక్‌ను పొందింది. చాహత్ బాజ్‌పాయ్ ఆంధ్రా కేడర్‌కు చెందిన ఐఏఎస్ అధికారి. చదువులో ఎప్పుడూ హుషారుగా ఉండే ఆమె ఇంటర్మీడియట్ తర్వాత ఐఐటీ ప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణత సాధించింది. ఆమె ఐఐటీ కాన్పూర్ నుండి ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ డిగ్రీని పూర్తి చేసింది. ఈ సమయంలోనే యూపీఎస్సీకి వెళ్లాలని నిర్ణయించుకుంది. ఇంజినీరింగ్ తర్వాత ప్రిపరేషన్ ప్రారంభించింది. గ్రాడ్యుయేషన్ సబ్జెక్టును కూడా ఆమె ఆప్షనల్ సబ్జెక్ట్‌గా ఎంచుకుంది. ఇందులో మంచి మార్కులు కొట్టేసి సక్సెస్ అందుకుంది..

# వసతి గృహాలపై, గురుకులాలపై సమగ్ర విచారణ జరపాలి

## -యుసిఎఫ్ఐ కరీంనగర్ జిల్లా కమిటీ



**అక్షర విజేత,కరీంనగర్:** కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా ఉన్న వసతి గృహాలపై రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర విచారణ జరపాలని భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్(యూసిఎఫ్ఐ) కరీంనగర్ జిల్లా కార్యదర్శి సంద గణేష్ పత్రికా విలేకరుల సమావేశంలో పాల్గొని తెలిపారు. అనంతరం మాట్లాడుతూ..రాష్ట్రవ్యాప్తంగా సంక్షేమ వసతి గృహాల వార్డెన్ లపై గురుకులాల ప్రిన్సిపాల్లు కొంతమంది ఉన్నతాధికారులు కుమ్మక్కయి విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించకుండా అవినీతికి పాల్పడుతున్నారు. విద్యార్థులకు సరైన వసతులు కల్పించకుండా అలాగే విద్యార్థులకు ఇవ్వాల్సిన కాస్మోటిక్ చార్జీలు కూడా ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే రాష్ట్ర వ్యాప్తంగా అసలు సమస్యలు పరిష్కారం కోసం సిట్టింగ్ జడ్జితో కమిటీ వేసి సమగ్ర విచారణ జరపాలని, అలాగే కొంతమంది వార్డెన్లు మరియు గురుకులాల ప్రిన్సిపాల్ లు, విద్యార్థులు లేకుండా ఉన్నట్టుగా రిపోర్ట్ చేసి డబ్బులు కాజేశారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రాజకీయ ఒత్తిల్లేకుండా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ గృహాలపై విచారణ జరపాలని డిమాండ్ చేశారు. అలాగే గురుకులాల పాఠశాలలపై కూడా సమగ్ర విచారణ జరపాలని మెస్ టెండర్ ఇతర టెండర్లపై కూడా విచారణ జరపాల్సిన అవసరం ఉందని తెలిపారు. మరియు ఉన్నతాధికారుల పర్యవేక్షణ చేయకుండా ఉండటం వలన ప్రిన్సిపాల్ వార్డెన్లు విద్యార్థులను ఆకలితో అలమటించే విధంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. నాణ్యమైన భోజనం పెట్టకపోవడం వలన విద్యార్థులు అనారోగ్యాల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ కాస్మోటిక్ చార్జీలను పెంచాలని మరియు ఎప్పటికప్పుడు విచారణ జరిపే విధంగా ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేయాలని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు దోమతెరలు మరియు ఏఎన్ఎం కేటాయించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో సంక్షేమ హాస్టల్లో విద్యార్థులను కలుపుకొని దశల వారి ఆందోళన కార్యక్రమాలు పిలుపునిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు గణేష్ సంపత్ తిరుపతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అంతారం గ్రామనికి బదిలీ పై వచ్చిన నూతన గ్రామ పంచాయతీ కార్యదర్శి

## సత్యనారాయణ రెడ్డి ,స్వాగతం పలికి సన్మానం



**అక్షర విజేత, తాండూరు** తాండూరు మండలం అంతారం గ్రామానికి, బదిలీపై వచ్చిన నూతన గ్రామపంచాయతీ అధికారి సత్యనారాయణ రెడ్డికి, బుధవారం ఘన సన్మానంతో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో.యువజన సంఘం సభ్యులు మరియు గ్రామ పెద్దలు.పూల మాల, శాలువతో సన్మానించి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో గ్రామ స్తులు కోస్గి ఆశన్న జంగనిమగులప్ప పంచాయతీ కార్యదర్శి బి విశాల్ తుమ్మనపల్లి మాణికం సంఘం శ్రీనివాస్ ఏసు కురువ కృష్ణ ప్రభు జంగని వెంకటేష్ పలువురు గ్రామస్తులు యువకులు ఉన్నారు.పంచాయతీ కార్యదర్శి అందరి సహకారం తో గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని చెప్పడం జరిగింది.

# పోచమ్మ తల్లి దీవెనలతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలి

## – లక్కమారి సంఘం అధ్యక్షుడు పెంతల మహిపాల్ రెడ్డి



**అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** పోచమ్మ తల్లి దీవెనలతో గ్రామ ప్రజలంతా సుఖ, సంతోషాలతో, పాడిపంటలతో, అష్టైశ్వర్యాలతో నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని లక్కమారి సంఘం ఇస్సిపేట గ్రామ అధ్యక్షుడు ఆకాంక్షించారు. బుధవారం ఇస్సిపేట గ్రామంలో లక్కమారి సంఘం ఆధ్వర్యంలో పోచమ్మ తల్లికి బోనాల పండుగను నిర్వహించారు. ఈ సందర్భంగా లక్క మారి సంఘం మహిళా సోదరిమణులు ఇంటింటా బోనం ఎత్తుకొని ఊరేగింపుగా పోచమ్మ తల్లి గుడికి చేరుకొని నైవేద్యం సమర్పించారు. అనంతరం టెంకాయలు కొట్టి, పోచమ్మ తల్లికి ఇష్టమైన యాటపోతులను హారతులి చ్చారు. ఈ సందర్భంగా పెంతల మహిపాల్ మాట్లాడారు. ఆ పోచమ్మ తల్లి ఆశీస్సులతో వర్షాలు సమృద్ధిగా పడి, పాడి పంటలతో గ్రామ ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించేటట్లు చూడాలని ఆ పోచమ్మ తల్లిని వేడుకున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో లక్కమారి కాపు సంఘం నాయకులు నాయకులు పాల్గొన్నారు.

# సయ్యద్ అజ్మతుల్లా పాషా బాయ్ గుండెపోటుతో మృతి..చాలా బాధాకరం

## -దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్



**అక్షరవిజేత, దేవరకొండ :** దేవరకొండ పట్టణంలోని అంజయ్య కాలనీకి చెందిన సయ్యద్ అజ్మతుల్లా గత రెండు సంవత్సరాలుగా జన సముద్రం పత్రిక విలేకరిగా, అలాగే ఎలక్ట్రికల్, పంపు సెట్లు రిపేర్ పని చేస్తున్న సయ్యద్ అజ్మతుల్లా గుండెపోటుతో మరణించారు సయ్యద్ అజ్మతుల్లా అందరితో చాలా ప్రేమగా ఆత్మీయంగా పలకరించే వాడని అజ్మతుల్లా మరణం దేవరకొండ పత్రికా విలేకరులకు దేవరకొండ పట్టణ ప్రజలకు, అతని యొక్క మిత్రులకు, కుటుంబ సభ్యులకు తీవ్ర విషాదం నెలకొల్పిందని, అజ్మతుల్లా కుటుంబ సభ్యులకు ఆ భగవంతుడు మనోధైర్యాన్ని కలిగించాలని కోరుకుంటూ సంతాపం వ్యక్తం చేశారు ఎమ్మెల్యే బాలునాయక్ కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు పత్రిక విలేకరులు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గంలో సమస్యలు పరిష్కరించండి

## -రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును కోరిన కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు

**అక్షర విజేత, కొవ్వూరు**

తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు నియోజకవర్గం లో ఉన్న సమస్యలను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లిన కొవ్వూరు శాసనసభ్యులు ముప్పిడి వెంకటే శ్వరరావు. త్వరలోనే సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రిని కలిసిన వారిలో. కొవ్వూరు టీడీపీ సీని యర్ నాయకులు మద్దిపట్ల శివరామకృష్ణ తదితరులు ఉన్నారు.



# సింగరేణి ఎక్స్ ఎంప్లాయిస్ డిపెండెంట్లకు కారుణ్య నియామక పత్రాలను అందజేసిన ఎమ్మెల్యే జీఎస్సార్..



**అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ – భూపాలపల్లి ఏరియా సింగరేణి ఎక్స్ ఎంప్లాయిస్ డిపెండెంట్లకు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కారుణ్య నియామక పత్రాలను అందజేశారు. సింగరేణి జీఎం కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా మొత్తం 14 మంది డిపెండెంట్లకు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు చేతుల మీదుగా కారుణ్య నియామక పత్రాలను అందజేశారు. అదేవిధంగా, వివిధ కారణాలతో మరో నలుగురు డిస్మిస్ కాగా, వారిని కూడా తిరిగి విధుల్లోకి తీసుకోడానికి నియామక ఉత్తర్వు పత్రాలను ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి ఏరియా సింగరేణి జీఎం సయ్యద్ అబీబ్ హుస్సేన్, ఎస్ ఓ టు జీఎం వెంకటరామిరెడ్డి, పర్సనల్ మేనేజర్ మారుతి తదితరులు ఉన్నారు.

# టేకుమట్ల మండలంలోని పలు గ్రామాలలో శుభ, అశుభా కార్యక్రమాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గండ్ర రమణ రెడ్డి



**అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** టేకుమట్ల, మండలంలోని గరిమెళ్ళపల్లి గ్రామం మాజీ సర్పంచి నల్లబెల్లి రవీందర్ నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

గండ్ర అభిమాని బండ పల్లె యూత్ నాయకుడు మేకల రాజు కూతుర్లు లక్ష్మి ప్రసన్న శ్రీ వర్షిత పుష్ప వస్త్రఅలంకరణ కార్యక్రమంలో పాల్గొని చిన్నారులను దీవించడం జరిగింది, దుబ్యాలలో సంగి రాజయ్య కోమల దంపతుల కూతురు సంధ్య హరీష్ వివాహంలో కార్యక్రమంలో పాల్గొని నూతన జంటను ఆశీర్వదించారు..సోమనపల్లి గ్రామానికి చెందిన ఉద్దమారి తిరుపతి కుటుంబానికి ముఖ్య నాయకులతో కలిసి మృతుని కుటుంబాన్ని పరామర్శించి,మృతికి గల కారణాలను తెలుసుకొని సంతాపం వ్యక్తం చేస్తూ తన ప్రగాఢ సానుభూతి తెలియజెసారు.

ఈ కార్యక్రమంలో టేకుమట్ల బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు సట్ల రవి గౌడ్, చిట్యాల జెడ్పిటిసి గొర్రె సాగర్ టేకుమట్ల మాజీ ఎంపీటీసీ ఆది రఘు, టేకుమల్ల మాజీ ఎంపీపీ బందెల నరేష్, కుందనపల్లి ఎంపీటీసీ వెంకటేశ్వర్లు రెడ్డి, దుద్యాల గ్రామ తాజా మాజీ సర్పంచ్ బిలకంటి ఉమేందర్రావు, కుందనపల్లి మాజీ సర్పంచ్ పొన్నం చంద్రయ్య, సోనపల్లి మాజీ సర్పంచ్ యుద్ధమారి మహేష్, వెంకట్రావుపల్లి మాజీ నేరెళ్ల శ్రీనివాస్, దొడ్ల కోటి,నేరెళ్ల రామకృష్ణ, బొడ్డు సదానందం,మారం లింగారెడ్డి, గువ్వాడి లక్ష్మణ్, నర్సింగరావు, సతీష్ కుమార్, ఎండి సలీం, కూకట్ల దేవేందర్ మరియు టిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తలు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సంపుర్ణంగా బందు పాటించిన దుకాణ సముదాయలు

## -తహసిల్దార్ కు వినతిపత్రం అందిస్తున్న దళిత సంఘాల నాయకులు

## -రొడ్డుపై బైటాయించిన దళిత సంఘాల నాయకులు ఏజెన్సీలో భారత్ బంద్ సంపూర్ణం.. -జైనూర్లో నిరసన ర్యాలీ.



**అక్షర విజేత జైనూర్ ప్రతినిధి:** ఎస్సీ, ఎస్టీల వర్గీకరణ పై దేశ అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పును వ్యతిరేకిస్తూ దేశ వ్యప్తంగా ఎస్సీ, ఎస్టీల రిజర్వేషన్ల బచావో సంఘర్షణ సమితి పిలుపు మేరకు ఏజెన్సీలోను భారత్ బంద్ సంపూర్ణంగా కొనసాగింది. బుదవారం జైనూర్ మండల కేంద్రంలో దళిత గిరిజన సంఘాలు ఎస్సీ, ఎస్టీల వర్గీకరణ తీర్పును నిరసిస్తూ ప్రధాన రహదారి గుండా ర్యాలీ నిర్వహించారు. ఎస్సీ, ఎస్టీల వర్గీకరణపై రాష్ట్రాలు ముందుకు వెళ్లకూడదని డిమాండ్ చేశారు. రిజర్వేషన్లలో ఇప్పుడున్న కోటా ను యధాతదంగా కోనసాగించాలని, రిజవ్వేషన్ బచావో అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా దళిత సంఘ నాయకులు కాంబ్లె అశోక్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీలకు రాజ్యంగ బద్దంగా సంక్రమించిన రిజర్వేషన్లను కేంద్ర ప్రభుత్వం గౌరవించడం లేదన్నారు. ఉపకులాల వర్గీకరణ పేరిట కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కులాల మధ్య చిచ్చుపెట్టి రాజకీయ లబ్ధికోసం కుట్ర పన్నుతున్నాయన్నారు. వర్గీకరణ అంశం పక్కన పెట్టి వెనుక బడిన ఉపకులాల అభివృద్ధికి ప్రత్యేక కమిషన్ వేసి వారి అభివృద్ధికి కృషి చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం దళిత సంఘాలు స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్ అడ బీరావ్ కు అందజేశారు. భారత్ బంద్ సందర్భంగా మండల కేంద్రంలోని ప్రైవేటు, ప్రభుత్వ పాఠశాలలు కళాశాలలు, దుకాణాలు స్వచ్ఛందంగా బంద్ పాటించారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘ నాయకులు, కాం అన్నారావ్, కాంబ్లె, బాబాసాహేబ్. కె నాగోరావ్, నాగ్మారే ఘట్నాకర్, భుతాడే వెంకటి, కిరణ్, సురజ్, సతీష్ గైక్వాడ్, సిద్ధార్థ సోమ్నాం, రాంజ్ కనక కోటేశ్వర్ రోట్నక రాహుల్ రాళె సత్యవాణి సురేందర్, మెస్రం కృష్ణ, ఆనంద్, పవన్, మహేష్, సాయి, దుద్దనే కరణ్, దళిత ఆదివాసి సంఘాల నాయకులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# వాగ్దానాలు చేశారు అమలు చేయడం మరిచారు

**అక్షర విజేత పెబ్బేర్** పెబ్బేర్ సంత కొన్ని జిల్లాల నుండి వ్యాపారస్తులు జీవన ఉపాధి కోసం ఎన్నో సంవత్సరాల నుండి రెండో రాష్ట్రాల గుర్తింపు పొందిన పెబ్బేర్ సంత అటువంటి సంతస్థలం ప్రజలకు ఎంతో ఉపయోగపడే ఎంతోమంది జీవన ఉపాధి పొందుతున్న సంతోష్ స్థలం 30 ఎకరాల 19 కుంటలు మన ఎమ్మెల్యే తుడి మెగా రెడ్డి చొరవ తీసుకొని మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్తే తొందరగా సమస్య పరిష్కారం అవుతుంది కానీ అధికారంలోకి వచ్చి 8 నెలలు అవుతున్న సమస్యకు పరిష్కారం చూపు లేకపోతున్నారు మేము గతంలో మున్సిపాలిటీ తీర్మానం కూడా చేశాము రెండోసారి కూడా చేసి పంపడం జరిగినది ఎప్పటికైనా స్పందించి పెబ్బేరు సొంత స్థలం 30 ఎకరాల 19 గుంటలు సంతకు అప్పగించాలని ఎమ్మెల్యే సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నాము ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ ఎద్దుల కరుణ శ్రీ సాయినాథ్



మున్సిపల్ వైస్ చైర్మన్ మేకల కరస్వామి కౌన్సిలర్ లు పాల్గొన్నారు

## మరికల్,ధన్వాడ మండల కేంద్రాల్లో సర్పంచ్ ఎన్నికల చర్చ!!!



అక్షర విజేత/మరికల్/ధన్వాడ . తెలంగాణలో పంచాయతీ ఎన్నికలకు మరి కొద్ది రోజుల్లోనే నగారా మోగనుంది.త్వరలోనే ఎన్నికల షెడ్యూల్ ను విడుదల చేసి, అక్టోబర్ నెల చివరి వరకు పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించినట్లు సమాచారం.అయితే ఐదేండ్ల క్రితం ఎన్నికల్లో కేటాయించిన రిజర్వేషన్ల ప్రకారమే ఎన్నికలు నిర్వహించాలని సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయించినట్లు తెలియ వస్తు ఉన్నది.ఈ విషయమై గ్రామాలలో సర్పంచ్ బరిలో నిలిచేందుకు అభ్యర్థులు సిద్ధమవుతున్నట్లు సమాచారం.అదేవిధంగా అంతర్గత సర్వేలు చేయించుకుని, గ్రామాలలో తమపై ఉన్నటువంటి ప్రజా అభిప్రాయాన్ని తెలుసుకునే ప్రయత్నం కూడా చేస్తున్నట్లు చర్చలు జోరుగా జరుగుతున్నాయి.మరికల్ మరియు ధన్వాడ మండల కేంద్రంలో గ్రామ సర్పంచ్ బరిలో ప్రతి పార్టీ నుండి ఇద్దరు లేక ముగ్గురు ఉండేందుకు సిద్ధంగా ఉన్నట్లు సమాచారం. దీని వల్ల కొంత మేరకు అభ్యర్థులను ఎన్నుకోవడంలో ఆయా పార్టీలకు ఇబ్బందికరమైన విషయమే,కాబట్టి గ్రామంలో వారి యొక్క మార్క్ ఎలా ఉంది?ప్రజల్లో వారి పట్ల అభిప్రాయం ఎలా ఉంది? అన్న విషయంపై నాయకత్వం చర్చించి సర్పంచ్ అభ్యర్థులను నిర్ణయించే దిశగా అడుగులు వేస్తున్నట్లు సమాచారం. ఏది ఏమైనా ప్రజలు తమకు పని చేసే నాయకులకు పట్టం కట్టాలన్నది ప్రజల ఆకాంక్ష!!! సరే మరి ఇంకా కొన్ని రోజులు వేచి చూడాల్సిందే!!!

## ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా నిరసన



అక్షర విజేత, మధిర ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక కమిటీ, మాల మహానాడు ఆధ్వర్యంలో చేపట్టిన భారత బంద్ లో భాగంగా బుధవారం మధిర వైయస్సార్ చౌరస్తా వద్ద మాల మహానాడు నాయకులు రాస్తారోకో నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాల మహానాడు నాయకులు వేల్పుల శివ, నీలం రమేష్, బల్లి విజయకుమార్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రిజర్వేషన్లను రద్దు చేయాలని కుట్ర చేస్తుందన్నారు. ఎస్సీ వర్గీకరణ విషయంలో సుప్రీం కోర్టు పునర్ పరిశీలన చేయాలన్నారు. దేశంలో చాలా రాష్ట్రాలు వర్గీకరణకు వ్యతిరేకంగా ఉన్నాయన్నారు. అనంతరం మాల మహానాడు నాయకులు మోటార్ సైకిల్లపై ర్యాలీగా వెళ్లి విద్యా సంస్థలను ప్రభుత్వ కార్యాలయాలను మూపించారు. మధిర ఆర్టీసీ డిపో నుండి బస్సులు బయటకు రాకుండా అడ్డుకున్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు బందెల ముత్తయ్య, రామాల ప్రకాష్, తుమ్మల జీవన్ కుమార్, రామాల సురేష్, కంచె రమేష్, రాజశేఖర్, మేడేపల్లి తంబి కుమార్, బుర్రి నాగరాజు, వేల్పుల శ్రీను, అబ్బూరి కిరణ్, మాల జర్నలిస్టుల సంఘం నాయకులు కటికల శ్యాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు క్రమశిక్షణ, కష్టపడే తత్వం అలవర్చుకోవాలి ఎంఈఓ దేశిరెడ్డి



అక్షర విజేత నంగునూరు :- నంగునూరు మండలం జెపి తండా ప్రాథమిక పాఠశాలలో.ప్లేట్లు టై బెల్టు బ్యాడ్జి పంపిణీ చేసిన నంగునూరు మండలం ఎంఈఓ దేశి రెడ్డి పాఠశాలలో చదువుతున్న 40 మంది విద్యార్థులకు స్టీల్ ప్లేట్లు టై బిల్టు పిల్లలకు పంపిణీ చేశారుఉపాధ్యాయులు శోభారాణి మేడం గారు సొంత డబ్బుల ద్వారా తీసుకోవడంజరిగింది ప్రధానోపాధ్యాయులు చంద్రం సార్ స్నేహితులు ప్లేట్లు పంపిణీ చేశారుపాఠశాల అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని ఎంఈఓ తెలిపారుఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు చంద్రం ఉపాధ్యాయురాలు శోభారాణి మేడంగ్రామ సర్పంచ్ బిక్షపతి నాయక్ ఉప సర్పంచ్ పిట్టల ఆంజనేయులు అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ లక్ష్మీ పిల్లల తల్లిదండ్రులు మహిళలు తదితరులు పాల్గొన్నారు

## రిజర్వేషన్లపై బీజేపీ కుట్ర!

**-వర్గీకరణ పై సుప్రీం కోర్టు తీర్పు రాజ్యాంగ విరుద్ధం!**

**-ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన తీరును మార్చుకోవాలి!**

**-ఆధిపత్య వర్గాల రాజకీయాల్లో క్రిమిలేయర్ పెట్టే దమ్ము రేవంత్ రెడ్డికి ఉన్నదా?**

**-బీఎస్పీ నారాయణ పేట జిల్లా అధ్యక్షులు బొదిగెలి శ్రీనివాస్**



అక్షర విజేత /మరికల్/ ధన్వాడ: ఎస్సీ,ఎస్టీ రిజర్వేషన్లపై బీజేపీ కుట్ర పన్నుతోందని బీఎస్పీ నారాయణ పేట జిల్లా అధ్యక్షులు బొదిగెలి శ్రీనివాస్ ఆరోపించారు.బీఎస్పీ జాతీయ అధ్యక్షురాలు మాయావతి గారి ఆదేశాల మేరకు సుప్రీం కోర్టు తీర్పును నిరసిస్తూ పలు సంఘాలు బుధవారం నారాయణ పేట జిల్లా కేంద్రంలో "భారత్ బంద్"కు ఇచ్చిన పిలుపుమేరకు ఆయన పాల్గొని మాట్లాడుతూ సుప్రీం కోర్టు తీర్పు రాజ్యాంగ విరుద్ధమని, పార్లమెంటులో చట్టం చేయకుండా కోర్టు ఏకపక్షంగా వర్గీకరణ తీర్పుతో పాటు క్రిమిలేయర్ విదానానికి ఆమోదం తెలపడం బీఎస్పీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దమ్ముంటే ఆధిపత్య వర్గాల రాజకీయాల్లో క్రిమిలేయర్ పెట్టే దమ్ముందా అని ప్రశ్నించారు.రేవంత్ రెడ్డి తన తీరును మార్చుకోవాలని లేకుంటే కాంగ్రెస్ పార్టీకి రాజకీయ సమాధి తప్పదని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో మాలల ఐక్య వేదిక జిల్లా నాయకులు గ్యాంగ్ హన్మంతు,మాలల ఐక్య వేదిక జిల్లా కార్యదర్శి బ్యాగరి రాములు, బీఎస్పీ సోషల్ మీడియా ఇంచార్జ్ అశోక్, నారాయణ పేట మండల అధ్యక్షులు రమేష్, బీఎస్పీ నాయకులు అజయ్,శివ, తిమ్మరాజు,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారి 167 పై వెలుగని లైట్లు

**-కురువ గేరి ప్రాంతంలో వీధిలైట్లు 4 నెలల నుండి వెలగట్లేదు,పట్టించుకోని అధికారులు**



అక్షర విజేత:మరికల్/ధన్వాడ: మరికల్ మండల కేంద్రం మీదిగా 167వ జాతీయ రహదారి వెళు తున్నది. ఇట్టి జాతీయ రహదారిపై మరికల్ పెట్రోల్ బంక్ సమీపము దగ్గర నుండి కురువ గేరి వరకు సెంట్రల్ లైట్లు వెలగడం లేదు. లైట్లు వెలగకపోవడంతో ఆ ప్రాంతం అంధకారంగా మారింది. ఆ ప్రాంతం నుంచి వెళ్లే ప్రయాణికులు, టీ కొట్టు యజమానులు, ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని వాహనదారులు, ప్రయాణికులు, గ్రామస్తులు, కురువ గేరి జాతీయ రహదారిపై 4 నెలల నుండి వీధిలైట్లు వెలగడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత జాతీయ రహదారి శాఖ మాత్రం పట్టించుకోవడం లేదు. జాతీయ రహదారి అధికారులు లైట్లు వెలుగని దగ్గర కొత్త లైట్లు వేసి ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడవలసిన బాధ్యత ఎంతైనా ఉందని ప్రజలు కోరుతున్నారు.

## మొగుళ్ళ పల్లి పోలీస్ స్టేషన్ వారి ఆధ్వర్యంలో మత్తు పదార్థాల గురించి అవగాహన సదస్సు. పాల్గొన్న మొగుళ్ళపల్లి ఎస్సై అశోక్.



అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : భూపాలపల్లి sp ఆదేశాల మేరకు మొగుళ్ళ పెల్లి SI బొరగుల అశోక్. మొగుళ్లపల్లి మండలం లోని కోర్కిషల మోడల్ స్కూల్ మరియు కళాశాల లోని విద్యార్థులకు మత్తు పదార్థాల గురించి అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది , ఈ కార్యక్రమంలో ఎస్సైఅశోక్ మాట్లాడుతూ మత్తు పదార్థాల వల్ల కలిగే దుష్పరిణామాలను గురించి మరియు సేవించడం వలన కలిగే సమస్యలు గురించి అలాగే NDPS act లోని సెక్షన్ ల గురించి వివరించడం జరిగింది .దానితో పాటు గంజాయి మత్తులో యువత బానిస కకుడదు యువత ఇలాంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండి వీటి నిర్మూలనకు పోలీస్ వారికి సహకరించాలని విద్యార్థులకు సూచించారు. గంజాయి గురించి తెలిసిన సమాచారాన్ని పోలీస్ వారికి 100 dial చేసి అందించాలని వారి వివరాలు గోప్యంగా ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమం లో పోలీస్ సిబ్బంది HC ప్రభాకర్ పిసి లు సారంగపాణి మరియు క్రిష్ణ, స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు

## ఎల్లమ్మ తల్లి ఆలయాన్ని దర్శించుకున్న ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్



అక్షరవిజేత, దేవరకొండ : డిండి మండలంలోని నెమిలిపూర్ గ్రామానికి చెందిన పల్ల ప్రభాకర్ రెడ్డి వారి సొంత వ్యవసాయ క్షేత్రంలో ఎల్లమ్మ పండుగ నిర్వహించిన సందర్భంగా వారి వ్యవసాయ క్షేత్రంలో ఎల్లమ్మ తల్లి ఆలయాన్ని సందర్శించి,అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అనంతరం ఎమ్మెల్యే ను శాలువాతో సత్కరించారు ఆ తల్లి దివ్వెనలు ఎల్లప్పుడూ దేవరకొండ నియోజక వర్గ ప్రాంత ప్రజలపై ఉండాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో దేవరకొండ జెడ్పిటిసి అరుణ సురేష్ గౌడ్,యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ,మాజి సర్పంచ్ శ్రీను నాయక్, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు

# ఓపెన్ స్కూల్ 2024 -25 సంవత్సరానికి ప్రవేశానికి గడువు



అక్షర విజేత, తాండూరు ఓపెన్ టెన్త్ ఇంటర్ ప్రవేశాలు ఈనెల ఆగస్టు 8 నుండి సెప్టెంబర్ 9 వరకు ఓపెన్ స్కూల్ ప్రవేశ గడువు ఉంటుందని బాయ్స్ స్కూల్ హెచ్ఎం, ప్రధానోపాధ్యాయులు తెలిపారు. బషీరాబాద్ మండల కేంద్రంలోని ఓపెన్ స్కూల్ స్టడీ సెంటర్ కోఆర్డినేటర్ మహమ్మద్ షరీఫ్ , ఓపెన్ స్కూల్ అడ్మినిస్ట్రేషన్ టీచర్ హిందీ పండిత్ ఎస్, రవికుమార్ ఒక ప్రకటనలో బుధవారం తెలిపారు, అడ్మిషన్ ఫీజు కొరకు టీఎస్ ఆన్లైన్లో మీ సేవ ద్వారా అప్లై చేసి రసీదు పొంది తగిన పత్రాలు తీసుకొని జడ్పిహెచ్ఎస్ ప్రభుత్వ బాయ్స్ హై స్కూల్ నందు ఎస్ ,రవికుమార్ ఉపాధ్యాయులు కు సంబంధించిన పత్రాలు సమర్పించవలెనని ఇంకా మరిన్ని వివరాలు తెలుసుకునేటకు ఈ మొబైల్ నెంబర్ 83 284 13321

## కుట్టు మిషన్ శిక్షణ పొందిన మహిళలకు సర్టిఫికెట్లు పంపిణీ

**-గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు**





అక్షర విజేత, దేవరపల్లి, తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం దేవరపల్లి మండలం యర్నగూడెం గ్రామంలో పార్టీ ఇండియా స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన కుట్టుమిషన్ల శిక్షణా తరగతుల్లో పాల్గొని వారికి సర్టిఫికెట్లు అందజేసిన గోపాలపురం నియోజకవర్గ శాసనసభ్యులు మద్దిపాటి వెంకట రాజు చేతులు మీదుగా పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు మాట్లాడుతూ. గ్రామీణ ప్రాంత మహిళలు ఆర్థిక స్వావలంబన కోసం ఇటువంటి శిక్షణలు ఇస్తూ మహిళలను ఆర్థికంగా ఎదిగే విధంగా పార్డిండియా స్వచ్ఛంద సంస్థ సేవలు అభినందనీయమని అన్నారు. కార్యక్రమంలో పార్డిండియా స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

## పెద్ద శంకరంపేట లో వృద్ధులకు వైద్య శిబిరం



అక్షర విజేత,పెద్ద శంకరంపేట్: పెద్ద శంకరంపేట్ ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో పెద్ద శంకరంపేట లోని యునాని ఆసుపత్రి వద్ద బుధవారం వృద్ధులకు వైద్య శిబిరం నిర్వహించారు.. వృద్ధాప్యం లో సాధారణంగా వచ్చే అనారోగ్య సమస్యలకు ఆయుష్ వైద్య విధానాల ద్వారా సులువైన చికిత్స అందజేయడం జరుగుతుందన్నారు. ఆయుష్ అనగా సాంప్రదాయ వైద్య విధానాల సమాహారం.. ఆయుర్వేదం యోగ ప్రకృతి చికిత్స యునాని హోమియోపతి అని వారికి వివరించారు.. ఈ కార్యక్రమంలో ఆయుష్ వైద్యురాలు డాక్టర్ రజిని.. యునాని వైద్యురాలు కన్నీరున్నీసా.. ఫార్మసిస్ట్ ప్రియా కుమారి సుస్మిత.. సిబ్బంది జాఫర్ సాయిలు దశరథ్ తదితరులు పాల్గొన్నారు.

## కిరాణా షాప్ గోదాంలో టాస్క్ ఫోర్స్ దాడులు

**-లక్షన్నర విలువ చేసే నిషేధిత గుట్కా లభ్యం**



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : నిషేధిత గుట్కాను నిల్వ చేశారని సమాచారంతో నగరంలోని కుమార్ గల్లీలో గల ఒక కిరాణా దుకాణం సంబంధించిన గోదాంలో బుధవారం టాస్క్ ఫోర్స్ పోలీసులు తనిఖీలు నిర్వహించారు. నిజామాబాద్ పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ ఆదేశాల మేరకు టాస్క్ ఫోర్స్ ఏసిపి విష్ణుమూర్తి ఆధ్వర్యంలో టాస్క్ ఫోర్స్ సిబ్బంది బుధవారం రాత్రి గోదాం లో తనిఖీలు నిర్వహించారు. విశ్వసనీయ సమాచారం మేరకు నిషేధిత గుట్కాను నిల్వ చేశారని సమాచారంతో తనిఖీలు నిర్వహించగా లక్ష విలువచేసే గుట్కాను గుర్తించారు. దానిని సీజ్ చేసి ఒకటవ టౌన్ పోలీసులకు అప్పగించారు. గుట్కాను సీజ్ చేసిన నిర్వాహకులపై కేసు నమోదు చేసినట్టు పోలీసులు తెలిపారు.

# పేకాట స్థావరం పై పోలీసుల దాడి



అక్షర విజేత సిద్దిపేట సిద్దిపేట రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని చిన్న గుండవెల్లి గ్రామ శివారులో కొంతమంది వ్యక్తులు కలిసి పేకాట ఆడుతున్నారని నమ్మదగిన సమాచారంపై సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు, సిద్దిపేట రూరల్ పోలీసులు కలిసి వెళ్లి రైడ్ చేయగా మొత్తం 6 కలిసి పేకాడుతున్నారు 5 మంది వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు, ఒక వ్యక్తి పారిపోయినాడు, వారి వద్ద నుండి 2680/- వేల రూపాయలు, 5 మొబైల్ ఫోన్లు, 6 మోటార్ సైకిల్ స్వాధీనం చేసుకున్నారు,సిద్దిపేట రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో టాస్క్ ఫోర్స్ అధికారులు మాట్లాడుతూ గ్రామాలలో, పట్టణాలలో ఫామ్ హౌస్ లలో, ఇళ్ళల్లో పేకాట, బహిరంగ ప్రదేశంలో జూదం మరే ఇతర చట్టవ్యతిరేకమైన కార్యక్రమాలు ఎవరైనా నిర్వహిస్తున్నట్లు తెలిస్తే లేదా ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నటు సమాచారం ఉంటే వెంటనే సిద్దిపేట టాస్క్ ఫోర్స్ అధికారుల నెంబర్లు 8712667445, 8712667446, 8712667447 లకు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.

# త్రాగునీటి సమస్యలపై పలు గ్రామాలను సందర్శించిన ఎంపీడీవో, యాదయ్య



అక్షర విజేత, తాండూరు తాండూర్ నియోజకవర్గం బషీరాబాద్ మండలంలోని త్రాగునీటి సమస్యలపై పలు పలు గ్రామాలను సందర్శించిన ఎంపీడీవో, యాదయ్య, మండల కేంద్రంలోని గ్రామ గ్రామంలో త్రాగునీటి సమస్యలు తలెత్తుతుందని.
స్వయంగా మాసన్ పల్లి,పర్శనాయక్ తండా, మంద నాయక్ తండ, నవాల్గా త్రాగునీటి సమస్య తెలవద్దని సమస్యను పరిష్కరించి. త్రాగునీటి బోర్ స్టార్టర్ కాలిపోయినందున వెంటనే రిపేర్ చేయుటకు పంచాయతీ కార్యదర్శులు ఆదేశించడం జరిగింది,
ఈ సందర్భంలో ఎంపీడీవో యాదయ్య మాట్లాడుతూ బుధవారం రోజు పలు గ్రామాలను సందర్శించి ఆ గ్రామాల్లో ఏ సమస్యలు ఉన్నాయో వాటిని వెంటనే వారి పంచాయతీ కార్యదర్శులకు తెలియజేసి సమస్యలు పరిష్కరించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ, కార్యదర్శి శేఖర్, వివిధ గ్రామ కార్యదర్శి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శిగా గుడిసె ప్రభు నియామకం

**బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్.**



అక్షర విజేత సిద్దిపేట సిద్దిపేట జిల్లా కేంద్రంలో హరిత హోటల్ నిర్వహించిన విలేకరుల సమావేశం బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్,బిసి సంక్షేమ సంఘం సిద్దిపేట జిల్లా అధ్యక్షులు నవీన్ మాట్లాడుతూ సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శిగా చిన్నకొడుర్ గ్రామానికి చెందిన గుడిసె ప్రభు ను నియమిస్తున్నట్లు ప్రకటించారు.అనతరం గుడిసె ప్రభు మాట్లాడుతూ నాపై నమ్మకం తొ సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించినదుకు సహకరించిన బిసి నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను అని అన్నారు.ఇక నుండి సిద్దిపేట జిల్లాలో తన వంతుగా బిసి లకు న్యాయం చేకూర్చే విధంగా ముందుకు సాగుతానని గుడిసె ప్రభు అన్నారు.ఈ కార్యక్రమంలో జాతీయ బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నవీన్ గౌడ్,జాతీయ బిసి సంక్షేమ సంఘం సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి గుడిసె ప్రభు,సిద్దిపేట జిల్లా అడిషనల్ ప్రధాన కార్యదర్శి సాయి కిరణ్,యూత్ జిల్లా అధ్యక్షులు పవన్,ఉపాధ్యక్షుడు భార్గవ్, చిన్నకోడూరు అధ్యక్షులు అరుణ్ ఉన్నారు.

# ఆత్మగౌరవం కోసమే మాలల భారత్ బంద్.

**-ఎస్సీ వర్గీకరణ తీర్పును సుప్రీంకోర్టు ఉపసంహరించుకోవాలి**

**-రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్.**



అక్షర విజేత, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా : ఎస్సీ, ఎస్టీ ఉపకులాల వర్గీకరణపై సుప్రీం కోర్టు తీర్పునకు వ్యతిరేకంగా ఆత్మగౌరవం కోసమే మాల సంఘాలు భారత్ బంద్?కు పిలుపునిచ్చింది. దీంతో బుధవారం రాష్ట్రంలో పలుచోట్ల నిరసనలు కొనసాగుతోంది. హైదరాబాద్ నగరం జూబ్లీ బస్ స్టాండ్ వద్ద మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్, జాతీయ మాల మహానాడు, కో- కన్వీనర్ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి, నాయకుల ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. కొన్ని ప్రభుత్వ, ప్రైవేట్? పాఠశాలలను మూసివేయించారు. మేడ్చల్ జిల్లాలో దుకాణదారులు స్వచ్ఛందంగా షాపులను మూసివేశారు. కొన్నిచోట్ల చౌరస్తాల వద్ద ధర్నా నిర్వహించారు. డిపోల నుంచి బస్సులు రాకుండా అడ్డుకున్నారు. ఎస్సీ వర్గీకరణ తీర్పును సుప్రీం కోర్టు ఉపసంహరించుకోవాలని మాల మహానాడు నేతలు డిమాండ్ చేశారు. హైదరాబాద్ జేబీఎస్ బస్టాండ్ ముందు ధర్నా చేస్తున్న నిరసనకారులను పోలీసులు అరెస్ట్ చేశారు. సుప్రీం కోర్టు తీర్పు రాజ్యాంగ మౌలిక సూత్రాలకు విరుద్ధంగా ఉందని మాలమహానాడు సంఘం నాయకులు వ్యతిరేకిస్తోందన్ని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజ్యాంగ వ్యతిరేక నిర్ణయం తీసుకునే అధికారం ఏ న్యాయ వ్యవస్థకు లేదని, పార్లమెంట్ తీర్మానం లేకుండా ఆర్టికల్ 341 న్ని సవరించే అధికారం ఎవరికి లేదని, ప్రధాని మోడీ అనువాద వారసుడిలా ఈ దేశంలో దళితుల అనైక్యతకు రాజ్యం పోషాడన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్, జాతీయ అధికార ప్రతినిధి దార సత్యం, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చిప్పల నర్సింగరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు నాయకోటి రవికాంత్, మహిళా కన్వీనర్ ఇందిరా ప్రియదర్శిని, గండమల్ల నాగార్జున, రాష్ట్ర కార్యదర్శి రెడ్డి మల్ల కృష్ణ, ఓయూ నేతల పట్ల నాగరాజు, దుర్గం వినోద్, నాయకులు కందుల శ్రీనివాస్, కైరా బాలు, సంగిపేట నరేష్, కుమార్, మనోజ్, సదానంద్, మురళి, బాలన్న, సంజయ్, కర్ణాకర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# కీటక జనత వ్యాధులపై సమీక్ష

-జిల్లా వైద్యాశాఖ అధికారి డాక్టర్ జి మురళీధర్



**అక్షర విజేత : మహబూబాబాద్ ప్రతినిధి** బుధవారం జిల్లా కలెక్టరేట్ లోని వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జి. మురళీధర్ జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులకు మరియు కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ కి, హెల్త్ సూపర్వైజర్లకు, కీటక జనతా వ్యాధులపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి మాట్లాడుతూ, వర్షాకాలంలో ముఖ్యంగా చికెన్ డెంగ్యూ, మలేరియా ఫైలేరియా, డెంగ్యూ, వ్యాధులు రాకుండా, ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రై డే చేయాలని, పరిసరాల పరిశుభ్రంగా ఉంచుకోవాలని,మలేరియా లార్వాలను డిస్కవర్ చేయాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని, హాస్టల్స్ విజిట్ చేయాలని, జ్వరం వస్తే, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారిని సంప్రదించాలని, మందులు సరిపడా ఉంచుకోవాలని, కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ సుధీర్ రెడ్డి, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ శ్రవణ్ కుమార్, కె.వి.రాజు,గీతా,హెల్త్ ఎడ్యుకేటర్, డిపిఓ రుక్మొద్దీన్, వైద్యాధికారులు, సూపర్వైజర్లు పాల్గొన్నారు.

# వర్గీకరణను వ్యతిరేకించడం అంటే సుప్రీంకోర్టు తీర్పు ను దిక్కరించడమే

-వర్గీకరణతో ఎస్సీ సామాజికవర్గంలోని అన్ని కులాలకు సమన్యాయం

-బీఎస్పీ పార్టీ తగిన మూల్యం చెల్లించుకుంటుంది

-బీజేపీ ఎస్సీ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యెంకనోళ్ళ వెంకటేష్ వెల్లడి.

**అక్షరవిజేత,రంగారెడ్డి బ్యూరో:** ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకించడం అంటే సుప్రీంకోర్టును వ్యతిరేకించినట్లేనని బీఎస్పీ పార్టీపై మండిపడ్డారు బీజేపీ ఎస్సీ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యెంకనోళ్ళ వెంకటేష్..ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును వ్యతిరేకిస్తూ బుధవారం కొన్ని కుల సంఘాలు భారత్ బంద్ కు పిలుపు ఇవ్వడంపై మండిపడ్డారు.ఈ సందర్బంగా మాట్లాడుతూ,,,ఎస్సీ వర్గీకరణతో ఎవరికి నష్టం జరగదని,వర్గీకరణతో ఎస్సీ సామాజిక వర్గంలోని అన్ని ఉప కులాలకు సమన్యాయం జరుగుతుందని
దీన్ని కొన్ని కుల సంఘాలు వారి రాజకీయ స్వలాభం కోసం పక్కతోవ పట్టిస్తున్నారని పేర్కొన్నారు.బహుజనుల పార్టీ బడుగు బలహీనర్గాల కోసం పనిచేసే పార్టీ అని చెప్పుకునే బీఎస్పీ పార్టీ ఎస్సీ సామాజిక వర్గంలోని ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదని,బీఎస్పీ పార్టీకి మాదిగ మాదిగ ఉప కులాలపైన వున్న కపట ప్రేమ బహిర్గతం అయిందని



ఈ వర్గీకరణ విషయంలో సుప్రీం కోర్ట్ తీర్పును అన్ని పార్టీలు సమర్థించాయని ఈ సందర్భంగా తెలిపారు...

# ఉత్తమ అవార్డు గ్రహీతకు సన్మానం

-ఉత్తమ అవార్డు అందుకున్న తలకొండపల్లి ఎంపిడివో శ్రీకాంత్.

-బీజేవైఎం కల్వకుర్తి అసెంబ్లీ కన్వీనర్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం.



**అక్షరవిజేత,రంగారెడ్డి బ్యూరో:** తలకొండపల్లి మండలం ఎంపీడీఓ గా విధులు నిర్వహిస్తున్న శ్రీకాంత్ కు స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా కలెక్టర్ శశాంక చేతులు మీదుగా ఉత్తమ అవార్డు అందుకోవడం జరిగింది.ఇందులో భాగంగా మంగళవారం బీజేవైఎం కల్వకుర్తి అసెంబ్లీ కన్వీనర్ పద్మ అనిల్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఎంపిడివో ను కలసి శాలువా,పూల మాలలతో సన్మానించారు.ఈ సందర్బంగా పద్మ అనిల్ ముదిరాజ్ మాట్లాడుతూ,,,నిజాయితీగా పని చేస్తూన్న వారిని ఎప్పుడూ ప్రభుత్వం గుర్తిస్తుందని అన్నారు.ఉత్తమ ఎంపీడీఓగా అవార్డు పొందడం పట్ల మండల ప్రజలు హర్శ్యం వ్యక్తం చేస్తున్నారన్నారు. మున్ముందు మీ సేవలు మరింత విస్తృతం చేసి,మండలన్ని మరింత అభివృద్ధి చేయాలని ఆకాంక్షించారు.ఇలాంటి ఉత్తమ పదవులు,అవార్డులు మున్ముందు మరెన్నో పొందాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఎంపీవో రాఘవా,ఏఈ. విద్యా సాగర్, రాధా కృష్ణ,శివ,అధికారులు మరియు నాయకులు గణేష్ ముదిరాజ్,రాము, నందిష్, మహేష్,రాజశేఖర్, ఉదయ్,శ్రీనివాస్,కుమార్,పాల్గొన్నారు..

# గెస్ట్ లెక్చరర్స్ పై ఎందుకీ వివక్షా?

-అతిథులకు ఉద్యోగ భద్రత కల్పించండి.

-ఓ స్త్రీ రేపురా" అన్నట్లుగా ఉంది గెస్టు రేన్యూవల్ వ్యవహారం తీరు.

-ప్రభుత్వ ఇంటర్ విద్యను బలహీనం చేస్తున్నారు.

-ఆ ముగ్గురు అధికారులు వల్ల ఇంటర్ బోర్డుకు,ప్రభుత్వానికి చెడ్డ పేరు.

-ఇంటర్ బోర్డు తీరుపై సర్వత్రా తీవ్ర విమర్శలు.

-3 నెలల పెండింగ్ వేతనాలుఇవ్వాలి.

-సదానందం గౌడు డిమాండ్..



**అక్షరవిజేత,రంగారెడ్డి బ్యూరో:** గెస్టు రేన్యూవల్ వ్యవహారం తీరు ఓ స్త్రీ రేపురా" అన్నట్లుగా ఉందని,ఇంటర్ బోర్డు తీరుపై మండిపడ్డారు సామాజిక విద్యావేత్త,గెస్ట్ లెక్చరర్స్ సంఘం రాష్ట్ర నాయకులు సదానందం గౌడ్...తెలంగాణ రాష్ట్రంలోని 405 ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గత పది సంవత్సరాల నుంచి విధులు నిర్వహిస్తున్న 1654 మంది అతిథ్యాపకులను కంటిన్యూయేషన్ కొనసాగించి ఉద్యోగ భద్రత కల్పించాలని గెస్ట్ లెక్చరర్స్ సంఘం రాష్ట్ర నాయకులు సదానందం గౌడ్ డిమాండ్ చేశారు.పాఠాలు బోధించాల్సిన లెక్చరర్స్ చెప్పులు అరిగేలా ఇంటర్ బోర్డు ఆఫీసుల చుట్టు తిరుగుతూ ఎమ్మెల్యేలు,మంత్రులు,ఇంటర్ బోర్డు కమీషనర్, ప్రిన్సిపాల్ సెక్రటరీలకు వినతిపత్రాలు అందజేసి 20రోజులు రోజులు అవుతున్న అతిథుల కంటిన్యూయేషన్ పై ఇవాల రేపు అంటూ కాలం వెళ్ళదీస్తున్నారు.ఐటి శాఖ మంత్రివర్యులు శ్రీధర్ బాబు యొక్క ఆదేశాల మేరకు జేఎల్ రిక్రూట్మెంటుతో సంబంధం లేకుండా అతిథి ఆధ్యాపకులను మేనిఫెస్టోలో పెట్టిన ప్రకారము 42,000 జీతం అందించి సూపర్ న్యూమరీ పోస్టుల ద్వారా ఉద్యోగ భద్రత కల్పిస్తామని ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రభుత్వ కళాశాల బలోపేతానికి అతిథి ఆధ్యాపకులు అహర్నిశలు కృషి చేయడం జరుగుతుంది
కళాశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచాము,చక్కటి రిజల్ట్స్ ని తెప్పించాము ,విద్యార్థులు తల్లిదండ్రుల మరియు అధికారం నుండి ప్రశంసలు పొందుతున్నాము.జీతాలు సక్రమంగా సమయానికి రాకపోయినా నిజాయితీగా సమర్థవంతంగా విధులు నిర్వహిస్తున్నాము.అలాంటి గెస్టు లెక్చరర్స్ ని కంటిన్యూయేషన్ ఇచ్చి సుపర్ న్యూ మరీ పోస్టుల ద్వారా ఉద్యోగ భద్రత కల్పించాలని గెస్టు లెక్చరర్స్ సంఘం రాష్ట్ర నేత సదానందం గౌడ్ విజ్ఞప్తి చేశారు...

# నర్సంపేట లో జరిగే సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి కార్యక్రమం నకు ఎమ్మెల్యే దొంతి, ఏసీపీ కిరణ్ కుమార్ ల ను ఆహ్వానించిన రమేష్ గౌడ్

**అక్షర విజేత,నర్సంపేట /** నర్సంపేట పట్టణం లోని పాపన్న సెంటర్ లో బహుజన వీరుడు, స్వయం పరిపాలకుడు శ్రీశ్రీశ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374 వ జయంతి కార్యక్రమం ఈ నెల 25 ఆదివారం రోజు న ఘనంగా చేయుచు న్నాము. ఈ జయంతి కార్యక్రమం నకు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, ఏసీపీ ఎల్. కిరణ్ కుమార్ ల నుబుధవారం ఆహ్వానించినట్లు గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ తె లిపారు.ఈ వేడుకను పురస్కరించుకొని సర్వాపురం రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద నుండి ప్రారంభమై, ఆర్డీఓ ఆఫీస్ మీదుగా ఎమ్మెల్యే క్యాంపు (ఆర్&బి ) కార్యాలయం నుండి ఉదయం 10 గంటలకు బహుజన సోదరులతో (గౌడ ) బైక్ ర్యాలీ పాపన్న గౌడ్ విగ్రహం వరకు జరుగుతుందన్నారు.ర్యాలీ అనంతరం పాపన్న గౌడ్ విగ్రహం వద్ద 11 గంటలకు సమావేశంనిర్వహించడం జరుగుతుందని ఆయన వివరించారు.డివిజన్ లోని అన్ని మండలాల పరిధిలోని ప్రతి గ్రామం నుండి మన సోదరులు సకాలంలో హాజరై పాపన్న గౌడ్ జయంతి కార్యక్రమం విజయవంతం చేయాలని రమేష్ గౌడ్ పిలుపునిచ్చారు. ఈ జయంతి కార్యక్రమం నకు మోకుదెబ్బ జాతీయ అధ్యక్షులు అమరవేణి నర్సాగౌడ్, సెక్రటరీ జనరల్ రగుల సిద్ది రాములు గౌడ్ హాజరువుతున్నారని రమేష్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గోపాగాని వెంకట్ గౌడ్, రాష్ట్ర నాయకులు మచ్చిక రాజు గౌడ్, శీలం వీరన్న గౌడ్,మద్దెల సాంబయ్య గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శులు బోడిగే మల్లేశం గౌడ్, కొండి రాము గౌడ్,ఉపాధ్యక్షులు జూలూరి హరిప్రసాద్ గౌడ్,డివిజన్ అధ్యక్షులు కందుల శ్రీనివాస్ గౌడ్, డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ నాంపల్లి వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షులు గండి గిరి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.





# ఏకలవ్య కో ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ ను స్వాగతిస్తూ మరొక డిమాండ్

‹-ఎరుకల హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు వొలుగమాను బలరాం ఎరుక



**అక్షర విజేత, పెబ్బేరు:** ఎరుకల హక్కుల పోరాట సమితి నేతృత్వంలో ఎరుకల తెగ ప్రజల హక్కుల కోసం చేసిన 27 సంవత్సరముల సుదీర్ఘ పోరాట ఫలితమే ఏకలవ్య కో ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ జీవో నెంబర్:5 ఏర్పాటని బుధవారం పెబ్బేరు ప్రెస్ క్లబ్ లో ఎరుకల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు వోలుగమాను బలరాం ఎరుకల అన్నారు.పోరాట సమితి ఆధ్వర్యంలో పాదయాత్రలు,అనేక జిల్లాల్లో వేలాది మందితో జిల్లా సదస్సులు,రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం నుండి దేశవాళీ పందుల చంపివేతను ఆపు చేయించడం,బోరియా కమిషన్ హైదరాబాదుకు వచ్చి రెండు రోజులు వేలాది మందితో ఎరుకల ప్రజలతో సదస్సు నిర్వహించి వారి అభివృద్ధికి సంబంధించిన ప్రణాళికలను రూపొందించి కేంద్ర ప్రభుత్వానికి పంపించడం,నాటి గిరిజన సంక్షేమ శాఖ ట్రైకార్ సంస్థ నుంచి అక్రమజీవో నెంబర్30 ను రద్దు చేయడం,గిరిజన సంక్షేమ రంగంలో మైదాన ప్రాంత ఐటిడిఏ ను సాధించుకోవడం,2004 సంవత్సరంలో రాజకీ ప్రాధాన్యతను సాధించుకోవడం లాంటి కార్యక్రమ పోరాటాల ఫలితమే ఈ ఏకలవ్య కో ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ అని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ తెలంగాణలోని ఎరుకల సమాజానికి వెలకట్టలేని తీరని అన్యాయం చేసిందని,ఎరుకల జాతి లో వెలుగు రేఖలు నేటి ప్రభుత్వం ద్వారా దశ కనబడుతుందని,ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని ఆహ్వానిస్తూ నిజమైన ప్రభుత్వాలకు అండగా ఉండాలని నిరుపేద ఎరుకల తెగ ప్రజల బతుకులు మారాలని కోరుకుంటూ ఏకలవ్య కో ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ స్వాగతిస్తూ, ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ను కూడా ఎరుకల హక్కుల పోరాట సమితి కి ఇవ్వాలని డిమాండ్ చేశారు. దీనివలన ఇటు ప్రభుత్వ లక్ష్యం మరియు అటు ఎరుకల ప్రజల అభివృద్ధి ఏకకాలంలో జరుగుతుందని అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో ఎరుకల హక్కుల పోరాట సమితి జిల్లా మరియు మండల స్థాయి సభ్యులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారి ఎన్ హెచ్-44రోడ్డు విస్తీర్ణంలో భాగంగా బోయిన్ పల్లి నుండి మేడ్చెల్ వరకు వెయి కోట్లతో నిర్మిస్తున్న రోడ్డు



**అక్షర విజేత, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా :** జాతీయ రహదారి ఎన్ హెచ్ – 44రోడ్డు విస్తీర్ణంలో భాగంగా బోయిన్ పల్లి నుండి మేడ్చెల్ వరకు వెయి కోట్లతో నిర్మిస్తున్న రోడ్డు విస్తీర్ణం పనులలో ఎదురయ్యె సమస్యలను పరిష్కరించేందుకు సంబంధిత శాఖల అధికారులు సహకరించి, నిర్మాణ పనులు పూర్తయేల చూడాలని మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు గౌతం తెలిపారు. బోయిన్ పల్లి నుండి మేడ్చెల్ వరకు నిర్మిస్తున్న 6 లైన్ల రోడ్డు విస్తీర్ణం పనులపై బుధవారం మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్సు హాలో జిల్లా అదనపు కలెక్టరు విజయేందర్ రెడ్డి కలిసి కలెక్టరు గౌతం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... రోడ్డు విస్తీర్ణంలో ఎదురవుతున్న సమస్యల గురించి ప్రాజెక్టు డైరెక్టరును అడిగి తెలుసుకున్నారు. రోడ్డు విస్తీర్ణంలో గల ఆక్రమణలను తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ ను కలెక్టర్ ఆదేశించారు. రోడ్డు నిర్మాణంలో అడ్డుగా ఉన్న పెట్రోల్ బంక్ అనుమతులను పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని జిల్లా పౌర సరఫరాల అధికారికి సూచనలు చేసారు. అండర్ పాస్ స్లిప్ రోడ్ పనులు, విద్యుత్ టవర్స్, డ్రెయిన్లు, పైప్ లైన్స్ పనులకు ఆటంకం కలుగకుండా సంబంధిత అధికారులు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. తొందరగా ఇతర స్థలాలో అవార్డులు క్లియరెన్స్ కు చర్యలు తీసుకోవాల్సిందిగా మరియు మ్యుటేషన్ చెల్లింపు జరిగిన స్థలాలు అప్పగించుటకై సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసరావు, ప్రాజెక్టు డైరెక్టర్ ఎన్.హెచ్.ఎ.ఐ, ఆర్డిఓలు ఉపేందర్, శ్యాంప్రకాష్, మున్సిపల్ కమీషనర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులు పట్ల అప్రమత్తంగా ఉండాలి



**-వ్యక్తిగత,పరిసరాల పరిశుభ్రత పై అందరికీ అవగాహన కల్పించాలి.**

**-ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి.**

**-ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో సమీక్షా సమావేశం.**

**-డిప్యూటీ డిఎంహెచ్వో,జయలక్ష్మి ఆదేశాలు.**

**అక్షరవిజేత,రంగారెడ్డి బ్యూరో:** ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనీ,దవాఖానకు వచ్చే రోగులకు సంబంధించిన అన్ని వైద్య పరీక్షలు,వైద్యం ఇక్కడే జాగ్రత్తగా అందించాలని ఆదేశించారు షాద్ నగర్ డివిజన్ డిప్యూటీ డిఎంహెచ్వో జయలక్ష్మి ఆదేశించారు.బుధవారం షాద్ నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ( పీహెచ్ సీ)లో బుధవారం సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు.ప్రతి శనివారం సంవత్సరంలో పిల్లలందరికీ వ్యాధి నిరోధక టీకాలు తప్పనిసరిగా ఇవ్వాలని సూచించారు. గ్రామాల్లో ఉన్న షుగర్ వ్యాధిగ్రస్తులని మరియు అధిక ఒత్తిడికి గురయ్యే వ్యాధిగ్రస్తులను వెంటనే గుర్తించి, బీపీ మరియు షుగర్ టాబ్లెట్లను ఆరోగ్యానికి కాపాడాలని సూచించారు. పోషకాహారం మరియు ఆహారపు అలవాట్ల గురించి అవగాహన కల్పించాలని అన్నారు.అనంతరం సమీపంలోని అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి, పిల్లల యొక్క హాజరు రిజిస్టర్ ను పరిశీలించి, వారికి అందిస్తున్న ఆహార పదార్థాలను గురించి తెలుసుకున్నారు.ఈ సమీక్ష కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ జే శ్రీనివాసులు, డివిజన్ వైద్యాధికారులు, ఎం ఎల్ హెచ్ పి వైద్యాధికారులు, హెల్త్ సూపర్వైజర్లు,మలేరియా డెంగు,మరియు చికెన్ గున్యా,ప్రాణాంతకమైన వ్యాధులు కారణం అయ్యే దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని సూచించారు.అనంతరం డిప్యూటీ డిఎంహెచ్వో మాట్లాడుతూ,,,వర్షాల నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదము ఉందని,వైద్యులు,సిబ్బంది నిత్యం అప్రమత్తంగా ఉండాలని సూచించారు.అన్ని రకాల సీజనల్ జ్వరాలకు సంబంధించిన రక్తం పరీక్షలు ఇక్కడే చేయాలని,కావాల్సిన కిట్లు,పరికరాలు అందజేస్తామని తెలిపారు.వ్యక్తిగత,పరిసరాల పరిశుభ్రత పై అందరికీ అవగాహన కల్పించాలని సూచించారు.అనంతరం సమీపంలోని అంగన్వాడీ కేంద్రానికి చేరుకొని,పిల్లల హాజరు రిజిస్టర్ ను, వారికి అందిస్తున్న ఆహార పదార్థాలు పరిశీలించారు. ఈ సమీక్ష సమావేశంలో ఎంత టికెట్ శ్రీనివాసులు, డివిజన్ వైద్యాధికారులు, ఎం ఎల్ హెచ్ పి వైద్యాధికారులు, హెల్త్ సూపర్వైజర్లు, డీఈవోలు మరియు ఏఎన్ఎం. లు తదితరులు హాజరయ్యారు...

## ఎస్సీ ఎస్టీ వర్గీకరణ సుప్రీంకోర్టు పునః పరిశీలించాలి

**-మండల తాసిల్దార్ కు వినతి పత్రం అందజేసిన మాలమహానాడు నాయకులు**

**నేలకొండపల్లి, మం(ఖమ్మం) అక్షరవిజేత :** సుప్రీంకోర్టు ఇటీవల ఎస్సీ ఎస్టీ వర్గీకరణను రాష్ట్ర ప్రభుత్వాలు చేసుకోవచ్చని ఇచ్చిన తీర్పును వ్యతిరేకిస్తూ మాల మహానాడు ఆధ్వర్యంలో బుధవారం తలపెట్టిన భారత్ బంద్ కార్యక్రమంలో భాగంగా నేలకొండపల్లిలో మాల మహానాడు ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించి అనంతరం నేలకొండపల్లి మండల తహసీల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నేలకొండపల్లి మండలం మాల మహానాడు అధ్యక్షుడు బట్టపోతుల ప్రకాశం మాట్లాడుతూ. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రాసేటప్పుడే అంటరాని కులాలు అన్నిటిని ఏకం చేసి వారందరినీ కలిపి షెడ్యూల్ క్యాస్ట్ గా ప్రకటించి వీరికి 15% రిజర్వేషన్ కల్పించారని. ఇప్పుడు కేంద్రలోని మోడీ ప్రభుత్వం ఐక్యంగా ఉన్న ఎస్సీ ఎస్టీలను గ్రూపులుగా విభజించాలనే ఉద్దేశంతోనే సుప్రీం కోర్టు ద్వారా తీర్పును ఇప్పించారని ప్రకాశం ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీ ఎస్టీలు ఐక్యంగా ఉంటే రాజ్యాధికారం వైపు పైన ఇస్తారని వారిని విడదీసే ఉద్దేశంతోనే ఎస్సీలను ఏబిసిడిలు గా వర్గీక రించేందుకు కుట్ర పన్నారని ప్రకాశం తీవ్రంగా ఆరోపించారు. ఈ సందర్భంగా నేలకొండపల్లి మండలం మాల మహానాడు రాజ్యాంగంలోని 341 342 ఆర్టికల్ ను యధావిధిగా కొనసాగించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రధానమంత్రి మోడీ భారతదేశంలో అసలు రిజర్వేషన్లు తీసేయాలనే ఉద్దేశంతో ఉన్నారని అందులో భాగంగానే బీహెచ్ఈఎల్. ఎల్ఐసి. రైల్వే. తదితర సంస్థలను ప్రైవేటు పరం చేయాలని చూస్తున్నారని ప్రకాశం ఆరోపించారు. రిజర్వేషన్లు ఎత్తివేసే ఉద్దేశంతోనే ప్రభుత్వ రంగ సంస్థలను ఒక్కొక్కటిగా



ప్రైవేటు పరం చేసేందుకు కుట్ర చేస్తున్నారని ప్రకాశం ఆరోపించారు. ఈ కుట్రలన్నిటిని ఎదుర్కోవాలంటే ఎస్సీ ఎస్టీలు ఐక్యంగా ఉండాలని మోడీకి వ్యతిరేకంగా ఉద్యమించాల్సిన అవసరం ఆసన్నమైందని ఆయన పిలుపునిచ్చారు. అంటరానితనం నిర్మూలించాలని క్రిమిలేయర్ విధానాన్ని రద్దు చేయాలని కులగణనను వెంటనే చేపట్టాలని. సామాజిక సమానత్వం కావాలనిఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండలం మాల మహానాడు మాజీ అధ్యక్షులు. చింతమల్ల మట్టయ్య. బైరం సుందర్ రావు. జిల్లా నాయకుడు నోచిన లక్ష్మయ్య. నేలకొండపల్లి మండలం నాయకులు. దుంపల సుధాకర్. పాలపాటి అశోక్. దుంపల బాలస్వామి. ఆలపాటి రమేష్. దుంపల రంజిత్. నోసిన లెనిన్. బట్ట పోతుల కిరణ్. గారెపాటి శ్రీను. తదితరులు పాల్గొన్నారు.

## క్షేత్ర స్థాయిలో రెవెన్యూ,ఇరిగేషన్ అధికారులు సర్వే నిర్వహించాలి

**-చెరవుల సర్వే పై సమీక్ష సమావేశం ఏర్పాటు.**

**-రెవెన్యూ,ఇరిగేషన్ అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ శశాంక.**



**అక్షరవిజేత,రంగారెడ్డి బ్యూరో:** జిల్లాలోని చెరవుల సర్వేను త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ శశాంక సంబంధిత రెవెన్యూ,ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు.బుధవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశ మందిరంలో కలెక్టర్ శశాంక అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్ తో కలిసి ఆర్డీఓలు,ఇరిగేషన్ అధికారులు,హెచ్.ఎమ్.డి.ఏ నోడల్ అధికారులతో చెరవుల సర్వే పై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ,,, జిల్లాలోని 1075 చెరవులు ఉండగా 945 చెరువుల సర్వే పూర్తి చేయడం జరిగిందని ఇంకా 38 చెరువుల సర్వే చేయవలసి ఉందని తెలిపారు.వారంలోగా చెరువుల సర్వే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ శశాంక్ సంబంధిత అధికారులను ఆదేశించారు.రెవెన్యూ అధికారులు గ్రామ నాక్షాలను,ఫహానిలను తీసుకొని క్షేత్ర స్థాయిలో రెవెన్యూ,ఇరిగేషన్ అధికారులు జాయింట్ సర్వే నిర్వహించి ఎఫ్.టి.ఐలను,బఫర్లను గుర్తిస్తూ కడీలను, సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని సూచించారు.క్షేత్ర స్థాయిలో పరిశీలించే సమయంలో ఆయా చెరవులకు సంబంధించిన మ్యాపులను తీసుకొని వెళ్ళి పరిశీలించాలన్నారు.తొలుత క్షేత్ర స్థాయిలో మండల స్థాయి తహశీల్దార్లు,ఇరిగేషన్ ఏ.ఈలు సంయుక్తంగా తమ పరిధిలోని చెరువులను పరిశీలించి డివిజన్ స్థాయికి నివేదికలు పంపలని, ఫైనల్ సర్వే నిర్వహించిన వెంటనే ఆయా చెరువుల నివేదికలను హెచ్.ఎమ్.డి.ఏ.కు పంపించాలన్నారు. ఎఫ్.టి.ఐలను,బఫర్లను గుర్తిస్తూ కడీలను ఏర్పాటు చేయాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. జిల్లాలోని చెరువులు అక్రమణలకు,రియల్టర్ల కబ్జాలకు గురికాకుండా గట్టి నివారణ చర్యలు చేపట్టడంతో పాటు,ఎక్కడైన చెరువులు కబ్జాలకు గురువుతున్నట్లు సమాచారం అందితే వెంటనే స్పందించి చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్,ఆర్డీఓలు సూరజ్ కుమార్,అనంత రెడ్డి,వెంకట్ రెడ్డి,సాయిరాం,వేణుమాధవ్,ఇరిగేషన్ డీఈ నరేందర్ రెడ్డి,హెచ్.ఎమ్.డి.ఏ నోడల్ అధికారి రమాదేవి, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు..

## రైలు పట్టాలపై గుర్తు తెలియని వ్యక్తి శవం



**అక్షరవిజేత,రంగారెడ్డి బ్యూరో:** కొత్తూరు మండలం వినాయక స్టీల్స్ సమీపంలో రైలు పట్టాలపై గుర్తు తెలియని వ్యక్తి రైలు కింద పడి మరణించాడని రైల్వే పోలీసులు మీడియాకు తెలిపారు.తిమ్మాపూర్ స్టేషన్ మాస్టర్ రహమత్ పిర్యాదు మేరకు గాను షాద్ నగర్ రైల్వే హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం షాద్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.మృతుడికి సుమారు 40 నుండి 45 ఏళ్లు ఉంటాయని తెలిపారు.మృతిని సంబందించిన వివరాలు ఎవరికైనా తెలిస్తే రైల్వే పోలీసులను సంప్రదించగలరని అన్నారు...

## గ్రంథాలయంలో చదువుకునే వారికి తగు సౌకర్యాలు కల్పించాలి

**-అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో**



**అక్షర విజేత : మహబూబాబాద్ ప్రతినిధి** మహబూబాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో అధ్యక్షతన అదనపు కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా గ్రంథాలయ సంస్థ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని గ్రంథాలయాల పరిధిలో పాఠకులకు ఆహ్లాదకరమైన వాతావరణంలో చదువు కొనుటకు, చర్యలు తీసుకోవాలని, త్రాగునీరు, మరుగుదొడ్ల సౌకర్యం కల్పించాలన్నారు.పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థినీ, విద్యార్థుల కోసం స్టడీ మెటీరియల్, బుక్స్ గ్రంథాలయంలో అందుబాటులో ఉండే విధంగా చూడాలని తెలిపారు. క్రమం తప్పకుండా మున్సిపల్, గ్రామపంచాయతీలు, గ్రంథాలయ పన్ను చెల్లించాలన్నారు.జిల్లా గ్రంథాలయా సంస్థ మహబూబాబాద్ పరిధిలో స్వంత భవనము గల శాఖ/ గ్రామ గ్రంథాలయాలకు వైట్ వాషింగ్, కలర్స్ తదితర అంశాలపై దృష్టి పెట్టాలని,రీడింగ్ రూమ్స్, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.ఈ సమావేశంలో ఇన్చార్జి సెక్రెటరీ టి. శ్రీలత, జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు, డిపిఆర్ఓ రాజేంద్రప్రసాద్, పాల్గొన్నారు.

Printed, published and owened by B.ANILKUMAR,H.NO:2-6, tharigoppula,jangaon dist; pin : 506224, Telangana state.published at DAIWIK PUBLICATIONS Pvt.ltd. printed at SNEHITHA PRINTERS, H.NO: 2-6, tharigoppula,jangaon Dist.pin : 506224, Telangana state.Editor : B.ANILKUMAR,Title code : TELTEL 02009,Cell : 7702866885.vijethatelugudaily@gmail.com